RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక





ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 70, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 12 - జూన్ - 2026 , వెల రూ.5/-

బీజేపీ ఇప్పుడు ఓటు చోరీ కాదు.. సీటు చోరీ చేస్తోంది



ఢిల్లీ, దేశ సమస్యలు, విద్యావ్యవస్థలో లోపాలపై రానున్న రెండు, మూడు నెలలపాటు దేశవ్యాప్తంగా ఆందోళనలు, ప్రచారాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. దేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలకు ప్రధాని మోదీ వెంటనే సమాధానం చెప్పాలని అన్నారు. మోదీ సర్కార్‌లో ప్రజలు, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయిని ఆరోపించారు. గురువారం ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించారు. మిగతా..2లో

నౌకలపై దాడులు ఆపండి

గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలపై భారత్ తీవ్ర ఆగ్రహం



ఢిల్లీ: గల్ఫ్ ఆఫ్ ఒమన్, దాని పరిసర జలాల్లో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల కారణంగా భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోవడంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా జరిపిన ఓ దాడిలో ముగ్గురు భారతీయులు మరణించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మిగతా..2లో

అత్యధిక వేడి ముప్పున్న ప్రపంచ టాప్-30 నగరాల్లో హైదరాబాద్!



ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి

వేగంగా పెరిగిన నగరీకరణ, పచ్చదనం తగ్గడమే ప్రధాన కారణాలు

ఈ వేసవిలో రికార్డు స్థాయిలో 47 రోజులు 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు

తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్: కేటీఆర్

- నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో భారీగా కురిసిన తొలి వాన
- చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయమ య్యాయన్న కేటీఆర్
- కాంగ్రెస్ సర్కార్ కేవలం రాజకీయాలపైనే దృష్టి పెడుతోందని విమర్శ



హైదరాబాద్: నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో కురిసిన తొలి పెద్ద వానకే నగరం అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. మిగతా..2లో

హైదరాబాద్‌కు ఐఐఎం కావాలి.. కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

- 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నా సీఎం రేవంత్‌రెడ్డి
- రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు
- వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలి
- యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు
- రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం



ఢిల్లీ,: దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పైసలు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు.

'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలి..

దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంకోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. మిగతా..2లో

పరీక్షల అక్రమాలపై దేశవ్యాప్త ఉద్యమం.. విద్యా మేనిఫెస్టో విడుదల చేయనున్న కాక్రోచ్ పార్టీ


ప్రకటించిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీపేక్

- పుణే నుంచి ఉద్యమం ప్రారంభం కానున్నట్లు వెల్లడి
- పేపర్ లీక్‌లపై కఠిన చర్యలకు డిమాండ్
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనన్న దీపేక్
- జూన్ 20న జంతర్‌మంతర్‌లో భారీ ఆందోళన



ఢిల్లీ: పరీక్షల నిర్వహణలో అక్రమాలు, పేపర్ లీక్‌లు, ఫలితాల జాప్యాలపై దేశవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజిత్ దీపేక్ ప్రకటించారు. పుణేలోని సావిత్రిభాయి యూనివర్సిటీ ప్రాంగణంలో సాయంత్రం ఈ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ విద్యా మేనిఫెస్టోను

పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు?



హైదరాబాద్, : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు.

కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు.. 'టీఆర్ఎస్'పై ముప్పేట దాడి



- కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'కు పేరు చిక్కులు
- 'టీఆర్ఎస్' పేరు తమదేనంటూ అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్
- మహారాష్ట్రకు చెందిన ఓ పార్టీ కూడా అదే పేరు కోసం దరఖాస్తు
- కవిత పార్టీ పేరుపై ఈసీకి వందలాది ప్రజా అభ్యంతరాలు

ఢిల్లీ షేక్ అయ్యేలా పవన్ సేన గళం..



అమరావతి: దేశ రాజధాని హస్తిన రాజకీయాల్లో ఇప్పుడు ఒక ప్రాంతీయ పార్టీ పేరు మారుమోగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఈసారి ఏకంగా ఢిల్లీ వేదికగా సరికొత్త పొలిటికల్ బాంబ్ పేల్చబోతున్నారు. సుమారు 150 మంది పార్టీ ముఖ్య నేతలతో కలిసి మూడు రోజుల పాటు ఆయన హస్తినలో చేయబోయే హడావుడి వెనుక ఒక బలమైన ఎజెండా ఉంది. ప్రాంతీయ పార్టీలు సాధారణంగా నిధుల కోసమో, రాష్ట్ర ప్రాజెక్టుల కోసమో ఢిల్లీ వెళ్లడం చూస్తుంటాం. కానీ, పవన్ కల్యాణ్ ఒక సరికొత్త పొలిటికల్ ఐడియాలజీని దేశానికి పరిచయం చేయడానికి వెళ్తుండటమే ఇక్కడ అసలు ట్విస్ట్. పవన్ కల్యాణ్ సుదీర్ఘ ఆలోచనల నుంచి పుట్టిన సరికొత్త భావజాలమే ఈ 'సేన గళం'. ఇది కేవలం ఒక రాజకీయ విభాగం మాత్రమే కాదు.. దేశంలోని నూతన తరం యువత మనోభావాలకు అద్దం పట్టే ఒక వేదిక. ప్రస్తుతం ఉన్న యువత పాతకాలపు కుల, ప్రాంతీయ సమీకరణాల కంటే పారదర్శకతను, రాజ్యాంగ విలువలని ఎక్కువగా కోరుకుంటోంది. వారి ఆశయాలకు ఒక పొలిటికల్ షేప్ ఇస్తూ.. జనసేన కేవలం ఏపీకే పరిమితమైన ప్రాంతీయ శక్తే కాదు, దేశవ్యాప్త యువత ఆలోచనలను ప్రభావితం చేయగల జాతీయ స్థాయి సిద్ధాంతాలున్న పార్టీ అని చాటిచెప్పడమే ఈ 'సేన గళం' ముఖ్య ఉద్దేశం. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఒక కొత్త వికృత ధోరణి కనిపిస్తోంది. ఎవరో వ్యక్తిగతంగా తప్పు చేస్తే.. దాన్ని ఒక సామాజిక వర్గానికి ఆపాదిస్తూ సోషల్ మీడియా వేదికగా కులాల మధ్య చిచ్చులు పెడుతున్నారు. ఇలాంటి చీప్ పాలిటిక్స్‌ను పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తప్పు చేసిన వాడిని శిక్షించాలి తప్ప, సమాజాన్ని విడదీయకూడదనే హెల్తీ మెసేజ్‌ను ఆయన బలంగా నమ్ముతున్నారు. ఈ సరికొత్త సామాజిక సామరస్య సందేశాన్ని నేషనల్ మీడియా ముఖంగా దేశవ్యాప్తంగా చర్చకు పెట్టడమే పవన్ కల్యాణ్ ప్రధాన లక్ష్యం.


దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి.. బీజేపీపై వైఎస్ షర్మిల ఫైర్



- రాజ్యసభ సీటు అంశంపై బీజేపీ అనవసరంగా స్పందిస్తోందని విమర్శ
- కేంద్ర ప్రభుత్వ 12 వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ము బీజేపీకి ఉందా అని ప్రశ్న
- ధరల పెరుగుదల, నిరుద్యోగం, మహిళల భద్రతపై కేంద్రాన్ని నిలదీత
- లక్షల కోట్ల అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- విభజన రాజకీయాలు చేసే బీజేపీకి ప్రజాభిమానం ఉండదని వ్యాఖ్య

అమరావతి: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజ్యసభ సీటు గురించి బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మిగతా..2లో

లక్షలాది మంది జీవితాలతో ఆడుకున్నారు.. డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ దర్యాప్తు జరిపించాలి: వైఎస్ జగన్



- మెగా డీఎస్సీలో భారీ కుంభకోణం జరిగిందన్న వైఎస్ జగన్
- నియామక ప్రక్రియపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్
- స్పోర్ట్స్ కోటాలో అక్రమాలకు పాల్పడి తమవారికి ఉద్యోగాలిచ్చారని ఆరోపణ
- చంద్రబాబు, లోకేశ్‌లే ముద్దాయిలు కాబట్టి న్యాయం జరగదని వ్యాఖ్య

నౌకలపై దాడులు ఆపండి
గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలపై భారత్ తీవ్ర ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

అమెరికా జరిపిన ఓ దాడిలో ముగ్గురు భారతీయులు మరణించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇటువంటి దాడులను వెంటనే నిలిపివేయాలని, దౌత్య మార్గాల ద్వారా శాంతిని నెలకొల్పాలని భారత విదేశాంగ శాఖ పిలుపునిచ్చింది. బుధవారం ఒమన్ తీరంలో 'ఎంటీ సెటెబెల్లో' అనే ఆయిల్ ట్యాంకర్‌పై అమెరికా బలగాలు దాడి చేశాయి. అమెరికా ఆంక్షలను ఉల్లంఘించి, ఈ నౌక ఇరాన్ నుంచి చమురు రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజనీర్ పట్నాల సురేష్ అనే ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. నౌకలోని మరో 21 మంది భారత సిబ్బందిని సురక్షితంగా రక్షించారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన భారత్, న్యూఢిల్లీలోని అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసి తన నిరసనను వ్యక్తం చేసింది. గడిచిన కొద్ది రోజుల్లో భారతీయులు ఉన్న మూడు నౌకలపై దాడులు జరిగినట్లు షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. జూన్ 8న 'మారివెక్స్' నౌకలో మంటలు చెలరేగగా, అందులోని 24 మంది భారత సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. గురువారం షినాస్ పోర్టు వద్ద 'ఎంటీ జల్పీర్' నౌకపై దాడి జరగ్గా, ఒమన్ అధికారులు స్పందించి 20 మంది భారత సిబ్బందిని రక్షించారు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. నావికుల భద్రతకు, అంతర్జాతీయ జలాల్లో నౌకల స్వేచ్ఛాయుత ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ నొక్కి చెప్పింది. ప్రస్తుతం హర్మూజ్ జలసంధిలో 13 భారతీయ నౌకలు, 562 మంది భారత నావికులు ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రభావిత సిబ్బందికి అవసరమైన సహాయం అందించేందుకు ఒమన్ అధికారులతో భారత ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోంది.

అత్యధిక వేడి ముప్పున్న ప్రపంచ టాప్-30 నగరాల్లో హైదరాబాద్!

ఢిల్లీ: ప్రపంచంలో అత్యధిక ఉష్ణోగ్రతల ముప్పును ఎదుర్కొంటున్న నగరాల జాబితాలో హైదరాబాద్ కూడా చేరింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తాజాగా వెల్లడించిన ఒక అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉష్ణ ప్రమాదాలు పొంచి ఉన్న 30 నగరాలలో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వేగవంతమైన పట్టణీకరణ వల్ల తలెత్తుతున్న పర్యావరణ ముప్పులకు ఈ నివేదిక అద్దం పడుతోంది. 'మూవింగ్ బియాండ్ ఎక్స్‌పోజర్' పేరిట ప్రపంచవ్యాప్తంగా 205 ప్రధాన నగరాలపై ఈ పరిశోధన నిర్వహించారు. కేవలం గరిష్ఠ ఉష్ణోగ్రతలు కాకుండా, నగరాల్లోని కూలింగ్ సదుపాయాలు, పచ్చదనం, సామాజిక-ఆర్థిక పరిస్థితులు వంటి వివిధ అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ నివేదికను రూపొందించారు. ఒక కోటికి పైగా జనాభా కలిగిన హైదరాబాద్ నగరానికి 'హీట్ వల్నరబిలిటీ ఇండెక్స్'లో 0.68 స్కోర్ లభించింది. ఈ జాబితాలో కైరో, మనీలా వంటి అంతర్జాతీయ నగరాల సరసన హైదరాబాద్ నిలిచింది. భారత్‌లోని అహ్మదాబాద్, నాగ్‌పూర్, మదురై నగరాల్లో హైదరాబాద్ కంటే ఎక్కువ ముప్పు ఉన్నట్టు ఈ నివేదిక స్పష్టం చేసింది. కాగా ముంబై, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ వంటి నగరాల పరిస్థితి కాస్త మెరుగ్గా ఉన్నట్లు వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉష్ణ ముప్పును ఎదుర్కొంటున్న టాప్-50 నగరాల్లో 14 భారత్‌కు చెందినవే కావడం గమనార్హం. ఈ ఏడాది వేసవిలో హైదరాబాద్ నగరం గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతటి తీవ్రమైన ఎండలను చవిచూసింది. ఏప్రిల్ 1 నుంచి జూన్ 5 మధ్యకాలంలో సుమారు 47 రోజులు పాటు ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. నగరం వేగంగా విస్తరించడం, పచ్చదనం క్షీణించడం, తగ్గిన కూలింగ్ సదుపాయాలు అందరికీ అందుబాటులో లేకపోవడం వంటి కారణాలు ఈ ముప్పును మరింత తీవ్రం చేస్తున్నాయని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నగరాలు తక్షణమే స్పందించి పచ్చదనాన్ని పెంచాలని, అందరికీ అందుబాటులో ఉండేలా కూలింగ్ సదుపాయాలను మెరుగుపరచాలని ఈ అధ్యయనం సూచిస్తోంది.

తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్: కేటీఆర్

హైదరాబాద్: నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో కురిసిన తొలి పెద్ద వానకే నగరం అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. 'తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నగర ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో నరకం చూస్తున్నా కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాకాలం కంటే ముందే ఎస్ఎన్‌డీపీ, ఎస్ఆర్‌డీపీ పథకాల ద్వారా నాలాల పూడికతీత, వ్యర్థాల తొలగింపు పనులను పక్కాగా సమీక్షించేవాళ్లమని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పద్ధతులను పూర్తిగా గాలికొదిలేయడం వల్లే చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయమయ్యాయని ఆరోపించారు. తెలంగాణ ఆర్థిక ఇంజన్ అయిన హైదరాబాద్ ప్రగతిని రేవంత్ సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, పరిపాలనను వదిలేసి కేవలం రాజకీయాల పైనే దృష్టి పెడుతోందని ఆరోపించారు. వర్షం పడగానే గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, విద్యుదాఘాతాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న ఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వానికి ముందస్తు సన్నద్ధత ఎక్కడ ఉందని నిలదీశారు. పాలనను పక్కనబెట్టి ప్రతిపక్షాలపై కక్షసాధింపులకు ప్రాధాన్యమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. ఈ తొలి వాన రాజకీయం ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య లొల్లిని మరింత ముదిరేలా చేసింది.

పరీక్షల అక్రమాలపై దేశవ్యాప్త ఉద్యమం..
విద్యా మేనిఫెస్టో విడుదల చేయనున్న కాక్రోచ్ పార్టీ

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా పార్టీ విద్యా మేనిఫెస్టోను కూడా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. రాజ్యాంగ పరిధిలోనే శాంతియుతంగా నిరసనలు చేపడతామని దీప్కే స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టడం, పరీక్ష ఫలితాలను సకాలంలో విడుదల చేయడం, నియామకాలు, ప్రవేశ పరీక్షల్లో పారదర్శకత పెంచడం, పరీక్షల నిర్వహణ సంస్థల జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలకు మేనిఫెస్టోలో ప్రాధాన్యం ఇచ్చామని వివరించారు. పరీక్షల నిర్వహణలో లోపాల వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ఈ మేనిఫెస్టోలో ప్రస్తావించామని చెప్పారు. పుణే నుంచి ప్రారంభమయ్యే ఈ ఉద్యమాన్ని దేశంలోని పలు నగరాలకు విస్తరించనున్నట్లు వెల్లడించారు. జైపూర్, లక్నో, అమృత్‌సర్, బెంగళూరు నగరాల్లో కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత జూన్ 20న ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో భారీ ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని దీప్కే స్పష్టం చేశారు. కోటి మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే తమ సమస్యలను వినే బదులు ప్రభుత్వం సోషల్ మీడియా ఖాతాలపై చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని దీప్కే కోరారు. తమ సంస్థను తేలిగ్గా తీసుకోకుండా విద్యార్థుల ఆందోళనలకు స్పందించాలని అన్నారు. ఇటీవల పరీక్షలకు సంబంధించిన అంశాలపై సోషల్ మీడియాలో తమ సంస్థకు మంచి గుర్తింపు లభించిందని, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం యువత ఆధ్వర్యంలో పనిచేస్తున్న వేదికగా ఎదుగుతోందని పేర్కొన్నారు.

పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు?

మొదటి పేజీ తరువాయి

ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు? అని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

బీజేపీ ఇప్పుడు ఓటు చోరీ కాదు.. సీటు చోరీ చేస్తోంది

మొదటి పేజీ తరువాయి

గురువారం ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించారు. మూడు గంటల పాటు సుదీర్ఘంగా ఈ భేటీ కొనసాగింది. ఈ సమావేశంలో చర్చించిన విషయాలపై మీడియాతో కేసీ వేణుగోపాల్ మాట్లాడారు.

మూడు, నాలుగు రోజుల్లో కార్యాచరణ..

దేశవ్యాప్త ఆందోళనలు, ప్రచారాలకు సంబంధించి మూడు, నాలుగు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లో పరిస్థితులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారాయని విమర్శించారు. కోర్టు నోటీసు ఆధారంగా చేసుకుని ఎఫ్ఐఆర్ లేకపోయినా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ధ్వజమెత్తారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ పత్రాలు సరిగా నింపకపోయినా ఆ నామినేషన్ అంగీకరించారని ఆగ్రహించారు. లోపాలున్నా బీజేపీ అభ్యర్థి నామినేషన్ స్వీకరించి.. ఎఫ్ఐఆర్ నమోదు కానీ కేసును సాకుగా చూపిస్తూ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మండిపడ్డారు.

ఆ నామినేషన్ తిరస్కరణపై పోరాడతాం..

దేశంలో ప్రజాస్వామ్యం దయనీయ పరిస్థితుల్లో ఉందని కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ గురించి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడానికి వెళ్తే



కార్యాలయం లోపలికి ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని అన్నారు. ఇతర పార్టీల్లో గెలిచిన ఎంపీలను బీజేపీ ఎంపీలుగా మార్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటివరకు ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ఇప్పుడు సీటు చోరీకి పాల్పడుతోందని ఆక్షేపించారు. దేశంలో ఉన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించామని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు, ఆర్థిక సంక్షోభం అంశాలపై మాట్లాడామని తెలిపారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా కేంద్రప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం బాగా పెరిగిపోతుందని చెప్పుకొచ్చారు.

దేశ యువత భవిష్యత్తు ఆందోళనలో ఉంది..

దేశ యువత భవిష్యత్తు ఆందోళనలో ఉందని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. పేపర్ లీకుల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రంగా ప్రభావితం అయ్యారని చెప్పారు. నీట్ పరీక్ష లీక్‌పై కేంద్ర విద్యాశాఖ మంత్రి కనీసం నైతిక బాధ్యత కూడా వహించడం లేదని ఆగ్రహించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేపర్ లీక్ అంశాలు దేశంలో ఇప్పుడు ఉన్న ప్రధాన సమస్యలని ప్రస్తావించారు. రానున్న రెండు, మూడు నెలల్లో విద్యావ్యవస్థ లోపాలపై దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పచ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతోందని... కానీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఉపశమన చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. భారత్ – అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల మన రైతాంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్త ఆందోళనల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు.

అందుకే మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ: ఎంపీ జైరాం రమేశ్

మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ విమర్శించారు. మధ్యప్రదేశ్ హోంమంత్రి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కూర్చుని మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

హైదరాబాద్‌కు ఐఐఎం కావాలి.. కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి

దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. కులాల మధ్య గోడలు కూల్చేందుకే ప్రతి నియోజకవర్గంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు.

ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నాం..

టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని



సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

లక్షలాది మంది జీవితాలతో ఆడుకున్నారు.. డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ దర్యాప్తు జరిపించాలి: వైఎస్ జగన్

అమరావతి: ఏపీ మెగా డీఎస్సీ పరీక్ష నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, దీనిపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)తో విచారణ జరిపించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ డిమాండ్ చేశారు. నేడు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, డీఎస్సీకి సంబంధించి వెలుగులోకి వస్తున్న వాస్తవాలు అత్యంత దిగ్భ్రాంతికరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కుంభకోణాలతో లక్షలాది మంది అభ్యర్థుల నమ్మకాన్ని వమ్ము చేసిందని, ప్రతిభావంతులైన నిరుద్యోగుల జీవితాలను తీవ్రంగా దెబ్బతీసిందని జగన్ ఆరోపించారు. ఇంతటి దారుణమైన నియామక ప్రక్రియను ఎక్కడా చూడలేదని అన్నారు. "అబద్ధాలు, మోసం, దగా, వెన్నుపోటు, కుంభకోణాలకు చొక్కా ప్యాంటు వేస్తే అది చంద్రబాబు అవుతారు" అని ఆయన విమర్శించారు. లక్షలాది మంది యువత ఆశలు, భవిష్యత్తు ముడిపడి ఉన్న డీఎస్సీ వంటి ప్రక్రియలో కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడటం అత్యంత దారుణమని అన్నారు.

'మేమూ బొద్దింకలమే.. జనరేషన్ జెడ్ చూస్తోంది'

ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను జనరేషన్ జెడ్ (+వఅ ్ఞ) గమనిస్తోందని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. "చంద్రబాబూ గుర్తుంచుకో, ఇది జెన్ జెడ్. జెన్ ఆల్ఫా కూడా వస్తోంది. తప్పులు ఒప్పుకోకుండా ఇబ్బంది పెడితే బొద్దింకలు తిరగబడతాయి" అని వ్యాఖ్యానించారు. నీట్ పేపర్ లీక్ తర్వాత



ఆన్‌లైన్‌లో మొదలైన 'జనతా కాక్రోచ్ పార్టీ' ఉద్యమం గురించి ప్రస్తావించగా, "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేం కూడా బొద్దింకలమే. యువతకు అన్యాయం జరిగితే వారు ఇలాంటి మార్గాలనే ఎంచుకుంటారు" అని జగన్ పేర్కొన్నారు.

అక్రమాలపై జగన్ వివరణ

డీఎస్సీ అక్రమాలపై జగన్ వివరంగా మాట్లాడుతూ.. 1995 నుంచి చంద్రబాబు పాలన లీకులు, అవినీతితోనే నిండిపోయిందన్నారు. ఈసారి డీఎస్సీ కన్వీనర్‌ను పక్కనపెట్టి, ప్రశ్నపత్రం రూపకల్పన, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఎస్సీఈఆర్‌టీ డైరెక్టర్‌కు అప్పగించారని, ఒకే అధికారి చేతిలో కీలక అధికారాలు కేంద్రీకరించి పారదర్శకతను దెబ్బతీశారని ఆరోపించారు. ప్రశ్నపత్రం ఎంతమంది చేతుల్లోకి వెళ్లింది, ఎంత దబ్బు చేతులు మారింది అనే విషయాలు థర్డ్ పార్టీ ఏజెన్సీ విచారణలోనే తేలుతాయన్నారు. స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయంటూ జగన్ ధ్వజమెత్తారు. "స్పోర్ట్స్ కోటా అభ్యర్థులకు అర్హత పరీక్ష రాయాల్సిన అవసరం లేదని, కేవలం పార్టిసిపేషన్ సర్టిఫికేట్ ఉంటే చాలని జీోలు ఇచ్చి తమకు కావాల్సిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇచ్చిన కాలేజీ, యూనివర్సిటీ, జిల్లా స్థాయి పోటీల పార్టిసిపేషన్ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు ఇచ్చారు. మరోవైపు, జాతీయ క్రీడల్లో బంగారు పతకాలు సాధించి ఇంటర్వ్యూలకు పిలిపించిన నిజమైన అభ్యర్థులకు ఉద్యోగాలు రాలేదు. మొత్తం 270 మంది అర్హత పరీక్ష రాయకుండానే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందారు" అని జగన్ వివరించారు.

సీబీఐ విచారణే శరణ్యం

తమ హయాంలో నోటిఫికేషన్ నుంచి నియామక పత్రాలు ఇచ్చే వరకు కేవలం నాలుగు నెలల్లో 1.30 లక్షల ఉద్యోగాలను ఎలాంటి లోపాలు లేకుండా భర్తీ చేశామని జగన్ గుర్తుచేశారు. డీఎస్సీ వ్యవహారంలో చంద్రబాబు, విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఆయన కుమారుడు లోకేశ్ ముద్దాయిలని, వారే తీర్పు చెబితే న్యాయం జరగదని, అందుకే సీబీఐ విచారణ డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. జూన్ 12న తలపెట్టిన 'వెన్నుపోటుకు రెండేళ్లు' నిరసన కార్యక్రమంలో ఈ డీఎస్సీ అక్రమాల అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు..
'టీఆర్ఎస్'పై ముప్పేట దాడి

హైదరాబాద్: కవిత ప్రతిపాదించిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)కు ఆరంభంలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయి. పార్టీ పేరు చుట్టూ తీవ్ర వివాదం నెలకొనడంతో, ఈ అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'టీఆర్ఎస్' అనే పేరును ఇతరులకు కేటాయించవద్దంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) పలు వైపుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ వివాదంలో ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'టీఆర్ఎస్' అనే పేరు 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రతో, ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ తమ పార్టీని ప్రజలు 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని, కాబట్టి ఆ పేరును వేరొకరికి కేటాయించవద్దని కోరుతూ ఈసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. మరోవైపు, కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' అనే సంస్థ కూడా 'టీఆర్ఎస్' అనే పేరు కోసం ఈసీకి దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు దరఖాస్తు చేసినట్లు తెలియవచ్చింది. ఇవి మాత్రమే కాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటన ఆధారంగా సుమారు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. అదే సమయంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో పార్టీ కూడా 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త నామాన్ని వాడటంపై అభ్యంతరం తెలుపుతూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ పరిణామాల నేపథ్యంలో, తమ వాదనలు వినిపించేందుకు కవిత ప్రతినిధుల బృందం త్వరలో ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతోంది. ఒకే పేరుపై ఇన్ని వైపుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న తరుణంలో కవిత తన కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరును దక్కించుకుంటారా లేదా అన్నది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి.. బీజేపీపై వైఎస్ షర్మిల ఫైర్

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యసభ సీటు అనేది మాట ఇచ్చిన వారికి, తీసుకున్న వారికి సంబంధించిన వ్యక్తిగత విషయమని, మధ్యలో బీజేపీ నేతల అసహనం, అతి స్పందన ఎందుకని షర్మిల ప్రశ్నించారు. తాము ప్ర

ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొన్న బైక్

ఇద్దరికి తీవ్ర గాయాలు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 11:సిరికొండ మండల కేంద్రం ఎన్ పెట్రోల్ బంకు సమీపంలో ఉదయం 10.గ సమయం లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్, ఎదురుగా వస్తున్న పెట్రోల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.?స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తూంపల్లి గ్రామానికి చెందిన అయినాల అశోక్ (వయసు 55 సంవత్సరాలు), ఏనుగంటి సాయిలు (వయసు 40 సంవత్సరాలు)ఇద్దరూ కలిసి బైక్‌పై (నెంబర్: ఎం16 జుచీ3245) వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ ట్యాంకర్



(నెంబర్: ఎం16 ఖదీ0943) వాహనాన్ని బలంగా ఢీకొట్టారు ఢట్యాంకర్ కింది భాగానికి బైక్ బలంగా తగలడంతో ఇద్దరూ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. బాధితుల్లో ఒకరికి తలకు తీవ్ర గాయమై రక్తస్రావం కాగా, తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు 108 కు ఫోన్ చేసారు అంబులెన్సు వచ్చివారిని జిల్లా ఆసుపత్రి కి తీసుకెళ్లారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కమ్మ కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు

అభినందనలు తెలిపిన ఖమ్మం కమ్మ మహాజన సంఘం నేతలు




హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: కమ్మ సమాజ అభ్యున్నతి, ఐక్యత, సంక్షేమం కోసం కృషి చేస్తున్న కమ్మ మహాజన సంఘం ప్రతినిధులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన బండి రమేష్, వైస్ చైర్మన్‌గా నియమించిన పరుచూరి మురళీకృష్ణలను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ మాట్లాడుతూ కమ్మ సమాజానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం సంతోష కరమన్నారు. చైర్మన్‌గా బండి రమేష్, వైస్ చైర్మన్‌గా పరుచూరి మురళీకృష్ణ నియామకం సమాజానికి మరింత ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యదర్శి చావా రాము మాట్లాడుతూ విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనతో పాటు యువత సాధికారతకు కమ్మ కార్పొరేషన్ వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. సమాజ సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేసేందుకు కార్పొరేషన్ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నల్లమల ఆనంద్, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, నంబూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన బండి రమేష్, పరుచూరి మురళీకృష్ణలకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి నాయకత్వంలో కమ్మ కార్పొరేషన్ సమాజాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఘనంగా కాంగ్రెస్ నాయకులు

రావెళ్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు

- మిత్ర మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభినందనలు శుభ కాంక్షలు

- అందరి ఆశీస్సులకు,అభిమానానికి ఋణ పడి ఉంటా : రావెళ్ల



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఠాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు మిత్ర మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణారావుతో కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల ప్రచారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కృషి చేస్తున్న నాయకుడిగా కృష్ణారావు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.

మండలంలో వివిధ ప్రాంతంలో వినాయక చవితి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలు, సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రీడా కార్యక్రమాలు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా ప్రజల మన్ననలు పొందిన నాయకుడిగా రావెళ్ల కృష్ణారావు ఎదిగారని పలువురు వక్తలు పేర్కొన్నారు. సేవా దృక్పథం, సామాజిక బాధ్యత, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకత్వ లక్షణాలు ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయని అభిప్రాయపడ్డారు.

భగవంతుని అనుగ్రహంతో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలిగి మరెన్నో జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవడంతో పాటు రాజకీయ, సామాజిక రంగాలలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మిత్రులు, అభిమానులు శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రావెళ్ల కృష్ణారావు మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై చూపుతున్న ప్రేమ, ఆదరణ, అభిమానాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మిత్రుల సహకారం, పార్టీ నాయకత్వ ప్రోత్సాహంతో మరింత సేవాభావంతో ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు , కడియాల నరేష్, సీనియర్ జర్నలిస్టులు, అత్తులూరి హనుమంతరావు, పోలంపల్లి నాగేశ్వరావు గొలుసు ఆంజనేయులు,పి ఉపేందర్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ఉపేందర్, రామచంద్ర రావు, పెంటమల్ల కోటయ్య, మిత్రులు, ఏపూరి హరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో ఒంటరి మహిళల సంఖ్య భారీగా పెరుగుదల

- ఎస్ఆర్ఎస్ నివేదికలో కీలక విషయాలు

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలుగు రాష్ట్రాల్లో ఒంటరిగా జీవిస్తున్న మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 'శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్) స్టాటిస్టికల్ రిపోర్ట్-2024' స్పష్టం చేసింది. విడాకులు, భాగస్వామిని కోల్పోవడం, వివాహం కాకుండా ఒంటరిగా జీవించడం వంటి కారణాలతో పురుషులతో పోలిస్తే మహిళలే అధిక సంఖ్యలో ఒంటరి జీవితాన్ని గడుపుతున్నట్లు నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఒంటరిగా జీవిస్తున్న మహిళలు పురుషుల కంటే దాదాపు రెండున్నర రెట్లు ఎక్కువగా ఉండగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ రెండు రాష్ట్రాల్లో ఒంటరి మహిళల సంఖ్య పురుషులతో పోలిస్తే దాదాపు నాలుగు నుంచి ఐదు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు నివేదికలో ప్రస్తావించారు.సామాజిక నిపుణుల అభిప్రాయం ప్రకారం:- కుటుంబ విభేదాలు, విడాకుల పెరుగుదల, భర్తల మరణాలు, ఉపాధి కోసం వలసలు, ఆర్థిక పరిస్థితులు, మహిళల్లో స్వయం ఆధారిత జీవనశైలి పెరగడం వంటి అంశాలు ఈ మార్పులకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో భాగస్వామిని కోల్పోయిన మహిళలు అధికంగా ఒంటరి జీవితాన్ని గడుపుతుండగా, పట్టణ ప్రాంతాల్లో విడాకుల కేసుల పెరుగుదల ప్రభావం కూడా కనిపిస్తున్నదని విశ్లేషకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, యువశక్తి అధికంగా ఉన్న దేశంగా పేరున్న భారత్ నెమ్మదిగా వృద్ధాప్య సమాజం వైపు అడుగులు వేస్తోందని ఈ నివేదిక సంకేతాలు ఇస్తోంది. జననాల రేటు క్రమంగా తగ్గడం, వృద్ధాప్య మరణాల పెరుగుదల, జీవితకాలం పెరగడం వంటి అంశాలు దేశ జనాభా నిర్మాణంలో కీలక మార్పులకు దారితీస్తున్నాయని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలు 70 శాతానికి పైగా శ్రామిక జనాభాతో ముందంజలో ఉన్నప్పటికీ, రానున్న కాలంలో వృద్ధుల సంఖ్య పెరగడం, కుటుంబ వ్యవస్థల్లో మార్పులు చోటుచేసుకోవడం, ఒంటరి మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన వంటి అంశాలు ప్రభుత్వాలకు సవాల్‌గా మారే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మహిళల సామాజిక భద్రత, మానసిక ఆరోగ్యం, ఆర్థిక పరమైన రక్షణ, వృద్ధాప్య సంరక్షణపై ప్రత్యేక విధానాలు అవసరమని సామాజిక వేత్తలు సూచిస్తున్నారు.

బాలికపై దారుణానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష ఘటనను బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌస్ ద్దీన్ ఖండించారు.చిన్నారి జీవితాన్ని ఛిద్రమయ్యేలా చేసిన ఇటువంటి దారుణాలకు నాగరిక సమాజంలో స్థానం లేదని పేర్కొన్నారు. ఈ ఘటనలో నిందితుడు ఏ రాజకీయ పార్టీకి చెందినవాడైనా, ఎంతటి ప్రభావశీలుడైనా చట్టం ముందు తలవంచాల్సిందేనని స్పష్టం చేశారు నేరానికి పార్టీ రంగు ఉండదని, నేరస్థుడు కేవలం నేరస్థుడేనని ఆయన వ్యాఖ్యానించారు. బాధిత బాలికకు మెరుగైన వైద్యం, పూర్తి భద్రతతో పాటు న్యాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని షేక్ గౌసుద్ది న్ పేర్కొన్నారు.ఘటనలో బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితుడిని రక్షించేందుకు, దర్యాప్తును ప్రభావితం చేసేందుకు లేదా బాధిత కుటుంబంపై ఒత్తిడి తీసుకురావడానికి ఎవరైనా ప్రయత్నించి ఉంటే, వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నేరం చేసినవాడితో పాటు నేరస్థుడిని కాపాడే ప్రయత్నం చేసినవాడు కూడా చట్టం ముందు జవాబు చెప్పాల్సిందేనన్నే సందేశం సమాజానికి వెళ్లాలని ఆయన అన్నారు. బాధిత కుటుంబానికి తన పూర్తి సంఘీభావం ప్రకటిస్తూ, బాధితురాలికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ

మహా కుంభాభిషేకానికి సన్నాహాలు ప్రారంభం

80వ పురుషోత్తమ బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆలయ కమిటీ, గ్రామ పెద్దల కసరత్తు



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలంలోని నిర్ధవెల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం మహా కుంభాభిషేకం, జీర్ణోద్ధార కార్యక్రమాల నిర్వహణకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం మండలంలోనే అత్యంత ప్రాచీన దేవాలయంగా గుర్తింపు పొందింది. గ్రామానికి ఒక వైపు శివాలయం, మరోవైపు వెంకటేశ్వర స్వామి ఆలయం ఉండటం విశేషంగా భావిస్తారు.ఆలయంలో బ్రహ్మోత్సవాలు 1947 సంవత్సరం నుంచి నిరంతరంగా నిర్వహిస్తున్నట్లు చారిత్రక ఆధారాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఉత్సవాలు ప్రారంభమై 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ చేసురువెల్లి భాస్కర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖ ఆగమ, ధర్మశాస్త్ర పండితుడు కాకునూరి సూర్యనారాయణ మూర్తిని కలిసి ఆలయ అభివృద్ధి, పునరుద్ధరణ కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆలయ జీర్ణోద్ధారం, మూలవిరాట్టుకు అష్టదిగ్బంధనం, సుదర్శన మహాయాగం, షోడశకళా మహాన్యాసం, మహా కుంభాభిషేకం వంటి వైదిక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. స్వయంవ్యక్త అర్చామూర్తిగా వెలసిన ఈ దేవాలయం ప్రత్యేకతను కాపాడుతూ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావాలని పిలుపునిచ్చారు.చరిత్రలో 1952లో అప్పటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ఆలయ ధ్వజస్తంభం, ముఖ మండప నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించినట్లు ప్రస్తావనలు ఉన్నాయి. ఆలయ అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలు, మతాలకు చెందిన వ్యక్తులు భాగస్వాములు కావడం ఈ క్షేత్ర విశిష్టతగా నిలిచింది.ప్రస్తుతం సర్పంచ్ భాస్కర్ గౌడ్ నేతృత్వంలో ఆలయ కమిటీ చైర్మన్ చిలువేరి చంద్రయ్యతో పాటు సభ్యులు పురుషోత్తమ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. "నా దేవుడు కాదు, మన దేవుడు" అనే భావనతో గ్రామ ప్రజలంతా ఐక్యంగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆచార్య సూర్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు.

సూదగాని యాదగిరి భౌతికకాయాన్ని

నివాళులర్పించిన నాగండ్ల దీపక్ చౌదరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ దడవాయుల సంఘం కోశాధికారి, 46 డివిజన్ నివాసి కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదగాని మల్లికార్జున్ తండ్రి సూదగాని యాదగిరి అకాల మరణ వార్త తెలుసుకొని వారి నివాసానికి విచ్చేసి యాదగిరి భౌతికకాయం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించిన ఖమ్మం అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ కమర్తపు మురళి. ఈ సందర్భంగా కుటుంబ పెద్ద ను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అధైర్య పడకుండా, ధైర్యం గా ఉండాలని వారిరువురు కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు ఎస్ కే రజ్జీ, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, నగర కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న, అల్లే సాయికిరణ్, దడవాయిల సంఘం అధ్యక్షులు నీలం రాజేష్, శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుల సమక్షంలో

జరీనా బేగం కుటుంబం గృహ ప్రవేశం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూమ్ గృహ పథకం ద్వారా లబ్ధి పొందిన 21 వ డివిజన్ జరీనా బేగం కుటుంబం గురువారం తమ నూతన గృహంలో గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అర్బన్ డిసిసి అధ్యక్షులు , మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, ఉపాధ్యక్షులు పాలకుర్తి నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల సాకారం చేస్తోందని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ గృహ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన నివాసాన్ని కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.జరీనా బేగం కుటుంబ సభ్యులు తమకు శాశ్వత నివాసం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న తమ కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఈ అవకాశం జీవితంలో మరువలేనిదిగా నిలిచిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు పాల్గొని జరీనా బేగం కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

ఘనంగా నిత్విక్ గగన్ శౌర్య (నిక్కి)పుట్టినరోజు వేడుకలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో కోనాయిగూడెం పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్, మానసల కుమారుడు నిత్విక్ గగన్ శౌర్య (నిక్కి).



మొదటి పుట్టినరోజు వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామచంద్రపురం సి.ఎస్.ఐ చర్చి అయ్యగారు బేతు రమేష్, ప్రియాంక లు ప్రార్థన చేసి చిన్నారి నిక్కిని ఆక్షింతలు వేసి ఆశీర్వదించారు. నేలకొండపల్లి మండలం మాల మహానాడు మాజీ అధ్యక్షుడు బైరం సుందర్ రావు,సుధా దంపతులు, చిలకబత్తిన విశ్వనాథం, నీలమ్మ దంపతులు, సీనియర్ జర్నలిస్ట్ బైరం ప్రసాదరావు, జ్యోతి దంపతులు చిన్నారిని అక్షంతలు వేసి ఆశీర్వదించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్...

అన్నపూర్ణ స్కీమ్‌కు 10 సంవత్సరాలు పూర్తి


-- దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ



కూకట్పల్లి, జూన్ 11 (నేటిశుభోదయ) తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పి. రామచంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నపూర్ణ స్కీమ్ విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నెలకు సరిపడే నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అలాగే బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా దివ్యాంగులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పి. రామచంద్రయ్యతో కలిసి త్వరలో మరింత పెద్ద స్థాయిలో సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, మహిళా అధ్యక్షురాలు కవిత, సుజాత గౌడ్, పారిజాత, స్వాతి ముదిరాజ్, సీనియర్ నాయకులు దారం వెంకటేశం గుప్త, మహంకాళి సూర్యనారాయణ, జేరుపోతుల రవీందర్ రావు, ఎడ్ల ప్రభాకర్, దారం సతీష్ గుప్తా, దండు కుమార్, ముత్యాల మురళీధర్, మల్లారెడ్డి, నర్ర దేవేందర్ రెడ్డి, మొగుడంపల్లి కిరణ్ గుప్తా, కందుల రమేష్, సోషల్ మీడియా అధ్యక్షులు మొహమ్మద్ బాబా, బాలానగర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు సూర్య ప్రకాష్ కోరపాటి తదితరులు పాల్గొన్నారు.అలాగే బాలానగర్ ప్రాంతానికి చెందిన దివ్యాంగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా సమాజంలోని అవసరమైన వర్గాలకు చేయూతనందించడం పట్ల నిర్వాహకులను పలువురు అభినందించారు.

48వ డివిజన్ అభివృద్ధి పనుల మంజూరు

కోసం మున్సిపల్ కమిషనర్‌కు సాయి కిరణ్ వినతిపత్రం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 48వ డివిజన్‌లో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి గురువారం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కి వినతిపత్రం అంద జేయడం జరిగింది.డివిజన్‌లోని ప్రధాన సమస్యలైన రోడ్ల నిర్మాణం, పార్కు అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వీధి దీపాల ఏర్పాటు తదితర అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించాం అని చెప్పారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఈ పనులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరాం. ఈ సందర్భంగా కమిషనర్ అభిషేక్ అగస్త్య స్పందిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి సిఫారసు మేరకు ప్రతిపాదిత అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి, త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 48వ డివిజన్ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.కమీషనర్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు అల్లే సాయి కిరణ్, 48 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బోజడ్ల సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు, ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుట్టబడి సీపీఎస్ బడిబాట కార్యక్రమం


ప్రారంభం జయ-శంకర్
బడిబాట కార్యక్రమము
మండల పరిషత్ కేంద్ర ప్రాథమిక పాఠశాల - వైరా (గుట్టబడి - CPS వైరా)
వైరా, వైరా మం., ఖమ్మం జిల్లా
1 నుండి 5 వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన
ప్రవేశం పొందుటకు కావలసిన పత్రములు
1. అడ్మిషన్ సమయానికి పిల్లవాని వయస్సు 5 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలి
2. గుర్తింపు కొరకు పుట్టిన తేదీ ధృవపత్రం (బర్త్ సర్టిఫికేట్)
3. పిల్లవాడు ఆధార్ కార్డు కలిగి ఉండాలి
4. ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో
5. తండ్రి ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు
6. ఆదాయ ధృవీకరణ పత్రం
7. ఇంగ్లీష్ మీడియంలో బోధన (1 నుండి 5వ తరగతి వరకు)
ప్రవేశం పొందిన పిల్లలకు ఉచిత పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, సాక్స్, బెల్ట్, టై, ఐడి కార్డు, బ్యాగ్
ఉచిత మధ్యాహ్న భోజనం
ఉచిత ఆటస్థలం, ఆట వస్తువులు
ఉచిత వైద్య పరీక్షలు
ఉచిత రవాణా సౌకర్యం
ఉచిత ట్యూషన్ ఫీజు
ఉచిత కంప్యూటర్ విద్య
ఉచిత ఇంగ్లీష్ కోచింగ్ క్లాసులు
ఉచిత ఇంగ్లీష్ స్పోకెన్ క్లాసులు
ఉచిత ఆంగ్ల మాధ్యమ పాఠశాల

జలగం పుట్టింది సామాన్య వ్యవసాయ కుటుంబంలో

ఖమ్మం, నేటి శుభోదయ ::: వ్యాపార రంగంలో అడుగుపెట్టినా, పెరిగింది రాజకీయ రణరంగంలో, ఓటములు ఎదురైనా వెనుకడుగు వేయలేదు. కష్టాలు కన్నీళ్ళు, అవమానాలు ఎదురైనా ప్రజాస్వామ్యంలో ప్రజల అభిమానంతో కార్యకర్తల కష్టంతో, నాయకుల కృషితో, స్వయం నిర్ణయాలతో అధిరోహించిన శిఖరాలు ఎన్నో, ప్రజా సమస్యల పరిష్కారంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిలో అధికారుల సహకారంతో ప్రజల హృదయాలలో గుర్తుండే విధంగా చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, నీటి ప్రాజెక్టులు, పరిశ్రమల స్థాపన, ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఎన్నో ఎన్నెన్నో అమలు చేసిన చిరస్మరణీయుడు ఆయనే మన జలగం వెంగళరావు, వారి 27 వ వర్ధంతి సందర్భంగా నాటి తరం పట్టుదలతో పనిచేయడం, సేవా దృక్పధం నేటి తరానికి అందిస్తున్న మహానీయుని చరిత్ర.శ్రీకాకుళం జిల్లా రాజం దగ్గర సోపేరులో 1922 మే 4వ తేదీన మాతా మహుల ఇంట జలగం వెంగళరావు జన్మించారు. తండ్రి కృష్ణాజిల్లాలో జమీందారి ఉద్యోగం చేస్తుండేవాడు. జలగం వెంగళరావు కు జలగం రామారావు, కొండలరావులు సోదరులు కాగా దామెర ప్రకాశమ్మ, కోటగిరి సత్యావతమ్మ, చెలికాని తాయారమ్మ లు సోదరీమణులు. తండ్రి ఉద్యోగం చేస్తున్న కేసర పల్లిలో బాల్యం గడవడంతోపాటు ప్రైమరీ విద్యను పూర్తి చేసి ఆ తదుపరి గన్నవరం తాలూకా హైస్కూల్ నందు ఎస్-ఎస్ఎల్సి వరకు చదివి ఉత్తీర్ణులయ్యారు. ఈ కాలంలో భావి జీవితానికి మంచి పునాదులు పడ్డాయి. బ్రిటీష్ వారితో తలపడి దేశానికి స్వాతంత్ర్యం సాధించుకోవడం అంత తేలికైన పనికాదు. మహాత్మాగాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, టంగుటూరి ప్రకాశం పంతులు, భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి నాయకుల పోరాటంలో దండుగా కదిలి పోరు చేస్తున్న ప్రజలపై లాఠీలు నాట్యం చేస్తున్నాయి. తుపాకీ గుండ్లు గుండెల్లో దిగుతున్నాయి. లక్షలాది మంది ప్రజలు దేశవ్యాపితంగా చెరసాలలో మగ్గుతున్నాయి. ఈ విషయాలు అన్ని విజయవాడ కేంద్రంగా పత్రికలలో పుస్తకాలలో వస్తున్న వార్తలతోపాటు ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం వెంగళరావును బాగా ఉద్యమం వైపు ఆకర్షించాయి. ఈ క్రమంలో పరిస్థితులు ఇలా ఉండగా కృష్ణా జిల్లా మాధవరానికి చెందిన వెలుగులేటి మాధవరావు కుమార్తె మంగాయమ్మతో వెంగళరావుకు వివాహం జరిగింది. ఈ వివాహ బంధమే వెంగళరావు జీవితాన్ని మలుపు తిప్పింది. మాదవరావుకు నాటి నైజాం రాష్ట్రంలోనే వరంగల్ జిల్లా మధిర తాలూకా చౌడవరం గ్రామంలో భూములు, కలప వ్యాపారం ఉండేవి. ఈ విధంగా మామతో కలిసి నైజాం ప్రాంతానికి వచ్చి బయ్యన్నగూడెం గ్రామంలో భూములు కొనుగోలు చేసుకుని స్థిరపడి వ్యవసాయం, వ్యాపారం చూస్తుండేవాడు. నాడు నైజాం ప్రభుత్వం అధికారులు, భూస్వాములు, పటేలులు, పట్వారీలు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా ఉండేది. నాటికి వెంగళరావు 22 సంవత్సరముల వయస్సులో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ సంస్థ ఏర్పడి దానికి స్వామి రామానంద తీర్థనాయకులు. ఆ సంస్థలో జలగం వెంగళరావు సభ్యుడిగా చేరి ఒక ప్రక్క వ్యవసాయం, మరో ప్రక్క కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలను సమీకరించి గ్రామాలలో దౌర్జన్యాలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పనిచేస్తూ నాయకుడిగా రాణిస్తున్న తరుణంలో నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని రద్దుచేయడంతో 1930లో తెలంగాణాలోనే అన్ని జిల్లాలో నాయకులందరూ సమావేశమైన ఆంధ్రమహాసభ ద్వారా నిజాంకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. దేశ వ్యాపితంగా స్వాతంత్రోద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుండగా నిజాంలో మాత్రం హింసలు రోజురోజుకు పెరుగుతున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమం చివరి దశకు చేరుకున్న సమయంలో 1947 ఆగస్తు 15 వ తేదీన దేశం మొత్తం స్వాతంత్ర్యం సిద్ధించిన రోజుకాగా, నిజాం మరికొన్ని సంస్థలు విముక్తికి నోచుకోలేదు. దివంగతులు బొమ్మకంటి సత్యనారాయణ, హైగ్రీవాచారి, మాడపాటి హనుమంతరావులు విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్నారు. జలగం వెంగళరావు తిరువూరు కేంద్రంగా చింతలపూడి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా నిజాంకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. 1948వ సంవత్సరములో చింతలపూడి వద్ద కొంతమంది కార్యకర్తలతో కలిసి రైఫల్స్తో జలగం దళం సంచరిస్తుండగా రజాకారు మూకలతో తారసపడి పోరు సారించి ఆంధ్రాప్రాంతంలోకి రాగానే ఆంధ్రాపోలీసులు అరెస్టు చేసి ఏలూరు సబ్జెల్లో 15 రోజుల పాటు నిర్భందించారు. తదనంతరం జరిగిన అనేక ఘటనల అనంతరం నెహ్రూ ఆధ్వర్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సర్దార్ వల్లభాయి పటేల్ పోలీస్ చర్యతో నిజాం లొంగిపోవడంతో సెప్టెంబర్ 17న నిజాం సంస్థానం స్వతంత్ర భారత దేశంలో కలిసింది. రాజకీయ మార్పులలో జిల్లాలోనే ఒక ప్రజా నాయకుడిగా జలగం వెంగళరావు ఎదిగారు. 1952వ సంవత్సరములో దేశవ్యాపితంగా పార్లమెంట్ రాష్ట్ర శాసన సభకు జరిగిన



ఎన్నికలలో వేంసూరు నియోజక వర్గం నుండి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు. 1957 వ సంవత్సరములో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగాంఎన్నికై 1957లో జరిగిన శాసన సభఎన్నికలలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్పర్టీ గెలిచే విధంగా కృషిచేసినాడు. తన సోదరుడు జలగం కొండలరావును వేంసూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిపించారు. వరంగల్ జిల్లా నుండి ఖమ్మం జిల్లా ప్రత్యేకంగా ఏర్పాటు కాగా మొట్టమొదటి ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మన్ గా ఎన్నికైనారు. 1962 వ సంవత్సరములో రాష్ట్ర శాసన సభకు వేంసూరు నియోజకవర్గం నుండి జలగం వెంగళరావు విజయం సాధించి జిల్లా రాష్ట్ర రాజకీయాల్లో చురుకుగా పాల్... నందు సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసి విద్యాభి వృతిదికి ఎనలేని కృషిచేసారు. 1975 లో తెలుగువారందరినీ ఒక దగ్గరకు చేర్చి హైదరాబాదులో ప్రపంచ తెలుగు మహాసభలు మొట్టమొదటిగా నిర్వహించడం ఒక చరిత్రగా నిలుస్తుంది. దివి సీమ ఉప్పెన ఆంధ్రా ప్రజలకు దుర్దినంగా చరిత్రలో మిగిలిన దానిని అనతికాలంలోనే అన్ని రకాల అభివృద్దులతో ప్రజలను ఆదుకుని యధాస్థితికి తీసుకురావడం వెంగళరావు పట్టుదలకు ఒక తార్కాణం. కేంద్రపరిశ్రమల మంత్రిగా 1986 అక్టోబరు 22వ తేదీన రాజీవ్ గాంధీ మంత్రి వర్గంలో చేరి ఔషధాలు తయారు చేసే ఫార్మా సంస్థల మందులను ప్రజలకు అందుబాటులోకి ఉండే విధంగా చేసారు. సిమ్మెంటు, కాగితముల పరిశ్రమలను ఏర్పాటు చేసి దేశ అవసరాలను తీర్చారు. బడా పారిశ్రామిక వేత్తలను దేశాభివృద్ధికొరకు ప్రజా అవసరాలు తీర్చడం కోసం పరిశ్రమలను స్థాపించారు. జై ఆంధ్రా తెలంగాణా ఉద్యమాలతోపాటు నక్సలైటు ఉద్యమాలను క్రమక్రమంగా అణచివేసారు. రాజకీయాలలో అనుభవం సాధించిన వెంగళరావు పాలనా అనుభవంతో రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కీలక భూమికను పోషించడమే కాక పరిపాలన దక్షత కలిగిన నాయకుడిగా ప్రజల, నాయకుల ఆదరాభిమానాలు, విశ్వాసాన్ని చూరగొన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంపై కేంద్రంలో జనతా పార్టీ అధికారంలోకి రాగానే విమద్దలాలు కమీషను వేస్తే నిర్దోషి జలగం వెంగళరావు అని పార్లమెంటులో ప్రకటించారు.వెంగళరావుకంటే ముందుగా ముఖ్యమంత్రులుగా పనిచేసిన నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య, కాసు బ్రహ్మానంద రెడ్డి, పివి నరసింహారావులు ప్రారంభించిన పనులను పూర్తి చేయడమే కాక నూతన ప్రాజెక్టులను ప్రారంభించి పూర్తి చేసి రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేసారు. వెంగళరావు సోదరుడు జలగం కొండల రావు ఒక సారి ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు ఖమ్మం యం.పిగా, జిల్లా పరిషత్ ఛైర్మన్ గా పనిచేసినారు. పెద్దకుమారుడు జలగం ప్రసాదరావు, జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ గా, రెండు పర్యాయాలు సత్తుపల్లి ఎమ్మెల్యే గా విజయం సాదించి నేదురుమల్లి జనార్ధన్రెడ్డి మంత్రి వర్గంలో పంచాయతి రాజ్ శాఖ మంత్రిగా పనిచేసినారు. చిన్న కుమారుడు జలగం వెంకటరావు సత్తుపల్లి నియోజకవర్గం నుండి ఒక సారి, కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఒక సారి గెలిచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజలకు విశేష సేవలు అందించినారు. ఈ విధంగా ఖమ్మం జిల్లా నుండి రాజకీయాలు నడిపిన శ్రీ జలగం వెంగళరావు కుటుంబం ఆరుదశాబ్దాలుగా జిల్లాలో, రాష్ట్రంలో, కేంద్రంలో రాజకీయాలు నిరాటంకంగా కొనసాగిస్తున్నారు.శ్రీ జలగం వెంగళరావు ప్రజల విశ్వాసంతో నమ్మకమైన ప్రజానాయకుడిగా వెలుగొందారు. 1984-89 ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినపుడు అందరూ ఏకమై జలగం వెంగళరావుకు వ్యతిరేకంగా పనిచేసారు. అయినా బహిరంగ సభల్లో శ్రీ జలగం మాట్లాడుతూ నాగార్జున సాగర్ నీళ్లలో నా నీడ కనపడద్ది, తినే పళ్ళెంలో వెంగళరావు బొమ్మకనపడద్ది అని ధైర్యంగా చెప్పగలిగిన ఏకైక నాయకుడు జలగం. నన్ను ప్రజలు నాయకుడిగా నెలబెట్టారు. వారి పనులు పూర్తి చేస్తాను. అని అంత విశ్వాసంగా బలంగా ప్రజలకు మనోధైర్యాన్ని కలిగించే నాయకుడే జలగం వెంగళరావు. ఎందరు ఏకమైనా నన్ను ఏమి చేయలేరు అని చెప్పిన ప్రజా నాయకుడు పరిపాలనా దక్షుడు నిరంతర శ్రమ జీవి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు నిరంతరం తపన పడే వ్యక్తి శ్రీ జలగం వెంగళరావు నేటి తరం నాయకులకు ఆదర్శవంతుడు. తన తుది శ్వాసను జూన్ 12 1999 వ తేదీన హైదరాబాద్ లో తన స్వగృహం నందు విడిచినారు.ఈ నెల 12వ తేదీన 27వ వర్ధంతి సందర్భంగా వారికి ఇవే మా హార్దిక నివాళులు...గోపిశెట్టి వెంకటేశ్వరరావు,యం.ఎ.బిఇడి,విశ్రాంత ఉపాధ్యాయులు - విశ్లేషకులు, రంగారావుబంజర్, పెనుబల్లి మండలం, ఖన 3.: 9676668991

భార్యపై తుపాకీతో కాల్పులు.. హత్య కేసు ఛేదన

గంటల్లోనే భర్త అరెస్ట్.. పిస్టల్, తూటాలు, కత్తుల స్వాధీనం




మల్కాజిగిరి, జూన్ 11: నేటి శుభోదయ:మల్కాజిగిరిలో సంచలనం సృష్టించిన మహిళ హత్య కేసును పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించారు. భార్యను తుపాకీతో కాల్చిచంపిన భర్తను అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన దేశీయ తయారీ పిస్టల్తో పాటు సజీవ తూటాలు, కత్తులు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, ఇంకొకరి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.పోలీసుల కథనం ప్రకారం.. మల్కాజిగిరి మారుతినగర్కు చెందిన ధమరా నిశారాణి (35), ఆమె భర్త ధమరా అరుణ్కుమార్ (48) మధ్య గత కొంతకాలంగా దాంపత్య విభేదాలు కొనసాగుతున్నాయి. భార్య ప్రవర్తనపై అనుమానాలు పెంచుకున్న అరుణ్కుమార్ తరచూ వేధింపులకు పాల్పడేవాడు. ఈ క్రమంలో జూన్ 10న సాయంత్రం ఇంట్లోనే నిశారాణిపై తుపాకీతో కాల్పులు జరపగా, ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం అందుకున్న మల్కాజిగిరి పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితుడి కదలికలను గుర్తించి జూన్ 11న ఉదయం మౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలో అరెస్ట్ చేశారు.అక్రమ ఆయుధాలతో పట్టుబడ్డాడునిందితుడి వద్ద నుంచి ఒక దేశీయ తయారీ పిస్టల్, మూడు సజీవ తూటాలు ఉన్న మ్యాగజైన్, బటన్ నైఫ్, రెండు స్టీల్ కత్తులు, సర్జికల్ బ్లేడ్, మారుతి బలెనో కారు, బజాజ్ చేతక్ స్కూటర్ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.గతంలోనూ కేసుఅరుణ్కుమార్పై అంబర్పేట్ పోలీస్స్టేషన్ పరిధిలో అక్రమ తుపాకీ కలిగి ఉన్న కేసు నమోదైందని, ఆ కేసులో జ్యుడీషియల్ కస్టడీ అనంతరం విడుదలైన తర్వాత కుటుంబ కలహాలు మరింత తీవ్రతరమైనట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు.పోలీసు బృందానికి కమిషనర్ అభినందనలుకమిషనర్ బి. సుమతి ఐపీఎస్ పర్యవేక్షణలో జాయింట్ కమిషనర్ సి. శ్రీధర్, అదనపు డీసీపీ రామ్కుమార్, ఏసీపీ యాదగిరి రెడ్డి, ఇన్స్పెక్టర్ బి. సత్యనారాయణ తదితరుల ప్రత్యేక బృందం కేసును వేగంగా ఛేదించింది. కేసును గంటల్లోనే పరిష్కరించిన అధికారులను కమిషనర్ అభినందించారు.కుటుంబ హింస, బెదిరింపులు, అక్రమ ఆయుధాల సమాచారం ఉంటే వెంటనే 100 లేదా 112కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

నిందితుడికి ఉరిశిక్ష వేయాలి

- 58 వ డివిజన్ ప్రజల డిమాండ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన గౌస్ పాషాను కఠినంగా శిక్షించాలని, బాధితురాలి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షం ఆధ్వర్యాన ఖమ్మం నగరం 58 డివిజన్ నందు నిరసన ర్యాలీ నిర్వహించారు. తొలుత బిసి కాలనీ నుండి రాపర్తి నగర్, బైపాస్ రోడ్డు వరకు కొనసాగిన ఈ ర్యాలీలో అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలకు చెందిన వందలాది మంది 58 వ



డివిజన్ ప్రజలు పాల్గొన్నారు. 12 ఏళ్ల బాలికపై అత్యాచారానికి ఒడిగట్టి చంపాలని కుట్ర చేసిన దుర్మార్గుడు గౌస్ పాషాను కఠినంగా శిక్షించాలని, బాలిక కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, సి సి ఐ మహిళా నాయకులు పోటు కళావతి, తాటి నిర్మల, బోడ వీరన్న, సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పాశం గోపాల్ రావు, సుంకుపల్లి కృష్ణారెడ్డి, తోకల రవి కుమార్, సురేష్, లక్ష్మీ కుమారి, నువ్వుల శ్రీదేవి, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, తాళ్లూరి సోమయ్య, నాంపల్లి శంకరయ్య, ఆకుతోట ఉపేందర్, కన్నెగంటి రామాచారి, పాలడుగు నాగేశ్వరావు, బిజెపి నాయకులు మేకల నాగేందర్, దాసరి మధు, కన్నెగంటి కృష్ణ చారి, మండడపు శ్రీనివాసరావు, సింహారెడ్డి డివిజన్ మహిళలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఖమ్మం చిన్నారిపై అఘాయిత్యం అత్యంత దారుణం

- శాంతిభద్రతల వైఫల్యానికి సజీవ సాక్ష్యం
-నిమ్స్లో బాధితురాలికి బీజేపీ నేతల పరామర్శ,
ప్రభుత్వ నిర్లక్ష్యంపై ధ్వజం

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన పైశాచిక అత్యాచార ఘటన సభ్యసమాజాన్ని తలదించుకునేలా చేసిందని, రాష్ట్రంలో కుప్పకూలిన శాంతిభద్రతలకు ఇది సజీవ సాక్ష్యమని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. దారుణానికి గురై ప్రస్తుతం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకుల బృందం గురువారం పరామర్శించింది. ఈ బృందంలో రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం జిల్లా ప్రభారీ బద్దం మహిపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వరరావు తదితరులు ఉన్నారు. నేరుగా ఆసుపత్రికి చేరుకున్న వీరు బాలిక పరిస్థితిని చూసి తీవ్రంగా చలించిపోయారు. అభం శుభం తెలియని పసికందు రెండు చేతులు విరిగిపోయి, తిరిగి నడవలేని దీనస్థితిలో ఉండటం హృదయ విదారకమని, ఆ పాప తిరిగి సాధారణ స్థితికి రావడం కష్టమని వైద్యులు చెబుతుండటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. అనంతరం నిమ్స్ వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి, బాలిక ప్రాణాలను కాపాడేందుకు ఎటువంటి లోటు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు.ఇంత ఘోరం జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత



అమానవీయంగా ఉందని బీజేపీ నేతలు మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ ఆ పేద కుటుంబానికి కనీస పట్టింపు లేకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్ష నేతలు వస్తున్నారంటే పంద మంది పోలీసులను మోహరించడంపై ఉన్న శ్రద్ధ, ఆ పసిపాపకు ఉచితంగా మందులు ఇప్పించడంపై ప్రభుత్వానికి లేకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పౌరులను కాపాడాల్సిన సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎక్స్ ఖాతా, వెబ్సైట్ హ్యాక్ అవ్వడమే ఈ ప్రభుత్వ చేతకానితనానికి అద్దం పడుతోందని నేతలు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు ఐదారు పోక్సో కేసులు నమోదవుతున్నాయని, వికారాబాద్ జిల్లాలోని యాలాల్, బొంరాస్పేట్, బషీరాబాద్, మోమిన్పేటతో పాటు నిర్మల్లో జరిగిన వరుస దాడులే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్సీఆర్బీ డేటా ప్రకారమే 2024లో 2200గా ఉన్న పిల్లలపై దాడుల కేసులు, ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 2025 నాటికి ఏకంగా 2400కు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అమానుష ఘటనకు పాల్పడిన నిందితుడు గౌస్ పాషాకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని నేతలు ఆరోపించారు. గతంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలు ఉండగా, ఇప్పుడు మంత్రి తుమ్మల అండతోనే రెచ్చిపోతున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో బోనకల్, చింతకాని, ఖమ్మం టౌన్లో కేవలం మూడు నెలల వ్యవధిలోనే ఇలాంటి ఘటనలు మూడు జరిగినా పాలకులు పట్టించుకోలేదని, బాధితులను బెదిరించి బయటకు రాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపై ఇలాంటి ఘటనలను బీజేపీ ఏమాత్రం సహించదని హెచ్చరించారు. తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి ఈ దారుణానికి పాల్పడిన మృగాలను ఉరితీయాలని, అప్పుడే ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడతారని డిమాండ్ చేశారు. అలాగే, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించడంతో పాటు, బాలిక పూర్తిగా కోలుకునే వరకు అయ్యే శస్త్రచికిత్సలు, ఉచిత వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరించాలని నేతలు స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని బీజేపీ నేతలు భరోసా ఇచ్చారు.

మల్కాజిగిరి డిగ్రీ కళాశాలకు విశేష స్పందన

నేరెడ్ మెట్, జూన్ 11, : దోస్త్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు తెలిపారు. తొలి రెండు దశల్లోనే బీకాం, బీఏ, బీఎస్సీ కోర్సుల్లో అధిక శాతం సీట్లు భర్తీ అయ్యాయని చెప్పారు. ఇంటర్ సప్లిమెంటరీ, టాస్, ఒకేషనల్, బ్రిడ్జ్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు కూడా డిగ్రీ ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. ఇంకా దోస్త్లో నమోదు చేసుకోని విద్యార్థులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన ఎంసెట్, నీట్ పరీక్షల్లో అవకాశం కోల్పోయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జూన్ 15లోపు 12090 దోస్త్ కోడ్ కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరిని ఎంపిక చేసుకోవాలని దోస్త్ సమన్వయకర్త డాక్టర్ అడవి రాజు విజ్ఞప్తి చేశారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులు జూన్ 20 నుంచి ధృవపత్రాల పరిశీలన కోసం కళాశాలను సందర్శించాలని, మొదటి సెమిస్టర్ తరగతులు జూలై తొలి వారంలో ప్రారంభమవుతాయని తెలిపారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్కు గుడ్బై చెప్పాలి.. పర్యావరణ పరిరక్షణలో యువత ముందుండాలి

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహణ



నేరెడ్ మెట్ , జూన్ 11, : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు యువత కీలక పాత్ర పోషించాలని వక్తలు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) మేడ్చల్ ప్రాంతీయ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ విభాగం, ఎకో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం -- పర్యావరణ పరిరక్షణ” అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణంగా మారుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు.పర్యావరణ ఇంజనీర్, నోడల్ అధికారి బి. రాజేందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ వ్యవస్థకు తీవ్ర నష్టం జరుగుతోందని వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువలు, చెరువులు, నదుల్లో పేరుకుపోవడం వల్ల జల కాలుష్యం పెరుగుతోందని, పశువులు, పక్షులు, జలచరాల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. వ్యర్థాల వర్గీకరణ, పునర్వినియోగం, రీసైక్లింగ్ విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, లింక్డ్ఇన్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్ షార్ట్స్ వేదికల ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన అంశాలపై నిర్వహించిన పోస్టర్ తయారీ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం కళాశాల ప్రాంగణం నుంచి విద్యార్థులు బ్యానర్లు, ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు సందేశాలు అందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవి రాజు, బోటనీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లలిత, లింగయ్య, అధ్యాపకులు, సిబ్బంది, సుమారు 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక సమాజంలో పర్యావరణ చైతన్యాన్ని విస్తరించేందుకు విద్యార్థులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ కార్యదర్శిగా డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి

- నియామకం పత్రాన్ని అందించిన అమరవాది లక్ష్మీనారాయణ



వైరా, నేటి శుభోదయ ::: వైరాకు చెందిన సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణ మూర్తి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ నియామక పత్రాన్ని గురువారం హైదరాబాదులో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కి అందించారు. గత 15 సంవత్సరాలుగా సేవా మార్గంలో ఉంటూ వైరా లయన్స్ క్లబ్ సభ్యులు గా సేవలందిస్తూ క్లబ్ అధ్యక్షుడిగా, జోన్ చైర్మన్ గా, రీజన్ చైర్మన్ గా సేవలందించారు. అదే విధంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లాలో బలోపేతానికి కృషి చేసారు. వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులుగా ఉంటూ నిరుపేద ఆర్యవైశ్యులకు రాయితీతో కళ్యాణ మండపాన్ని అందుబాటు లో ఉంచుతున్నారు.

ప్రభుత్వ పథకాల పై విస్తృతంగా ప్రచారం చేయాలి

: కాంగ్రెస్ నేత తుంబూరు దయాకర్‌రెడ్డి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రభుత్వ పథకాల పై విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్‌రెడ్డి సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతుందని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో అనేక మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి ప్రతీ ఇంటికి తెలిసేలా క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో తిరుగులేని శక్తిగా ఫలితాలు ఉంటాయని అన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, సర్పంచ్ లు బోయిన వేణు, ధీరావత్ ఆశోకరాణి, నాయకులు జెర్రిపోతుల అంజని, పసుపులేటి శ్రీలత, రాయపూడి నవీన్, వెంకన్న, గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్, రాయపూడి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతి కోసం ఆదిల్ నేతృత్వంలోని ఏఎండిఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

: డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



పాల్వంచ, నేటి శుభోదయ ::: మహిళల అభ్యున్నతి కోసం, వారి ఆర్థిక భాగోగుల కోసం ఎంతగానో కృషి చేస్తూ, వారికి అండగా ఉంటున్న ఆదిల్ ఆయన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏఎండిఆర్ ఫౌండేషన్ సేవలు ఎంతో ప్రశంసనీయమని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదిల్ నేతృత్వంలోని ఏఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న బ్యూటీషియన్ కోర్సు ప్రారంభ కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర కళాశాల ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో కొత్వాల మాట్లాడుతూ మహిళల సాధికారిత కోసం స్వచ్ఛంద సంస్థలు ముందడుగు వేయాలన్నారు. ఆదిల్ సామాజిక దృక్పథం ఉన్న సేవకుడని, పేద ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ పాలక వర్గం, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రామచంద్ర కళాశాల అధ్యాపకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

- జలసౌధ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులతో కలిసి పాల్గొన్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై గురువారం ఎర్రమంజిల్ జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. సీతమ్మసాగర్, సీతారామ ప్రాజెక్టులతో పాటు జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన ప్రయోజనాలు అందిస్తామని చెప్పారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించడంతో పాటు పాత ఆయకట్టును స్థిరీకరించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థాలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు,11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు.

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమూనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

మజ్జిగ దాతలకు ఘన సన్మానం

42 రోజుల సేవా కార్యక్రమం విజయవంతం



రాథోడ్, బోనకల్, జూన్ 11: మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం 42వ రోజుతో విజయవంతంగా ముగిసింది. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మే 1వ తేదీన ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, కార్మికులు, ప్రజలకు చల్లని మజ్జిగ అందించి దాహార్తిని తీర్చారు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, సంఘ సభ్యులు, స్వచ్ఛంద సేవకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. 42 రోజుల పాటు నిరంతరంగా మంచినీటి పంపిణీ చేపట్టిన కొణతాలపల్లి నాగేశ్వరరావు -- కృష్ణవేణి దంపతులను ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి వివిధ వర్గాల ప్రజలు, దాతలు విశేషంగా స్పందించడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన ప్రతి దాత సేవాభావాన్ని కొనియాడారు.అనంతరం ఈ మహత్తర కార్యక్రమాన్ని ముందుండి నడిపించి విజయవంతం చేసిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావును సంఘ నాయకులు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం చివరి రోజు కీర్తిశేషులు బానోతు గణేష్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మజ్జిగ ఖర్చులు భరించారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయంబోనకల్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరంతరంగా నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం అభినందనీయమని సీపీఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు , మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.ప్రతిరోజూ ప్రయాణికులు, కార్మికులు, రైతులు మరియు సాధారణ ప్రజలకు ఉచితంగా మజ్జిగ అందించడం గొప్ప మానవతా సేవ అని కొనియాడారు. సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమానికి సహకరించడం హర్షణీయమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు పరస్పర సహకార భావనను బలోపేతం చేస్తాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు, దాతలు, స్వచ్ఛంద సేవకులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు. వక్తలు మాట్లాడుతూ, ప్రజల కోసం చేపట్టిన ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా ఆర్యవైశ్య సంఘం మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, దాతలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రకృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత


శివ్వారం మోసళ్ళ అభ యారణ్యం సందర్శన ఎం. వినయ్ నాయక్



మంథని, జూన్-11, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే క్రమంలో భాగంగా, 'ఎన్విరాన్‌మెంట్ థీమ్ ప్రోగ్రామ్స్'లో భాగంగా గురువారం శివ్వారం మొసళ్ల అభయారణ్యం వేదికగా 'వనదర్శిని' కార్యక్రమాన్ని నిర్వహించామని మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ తెలిపారు. ?ఈ కార్యక్రమంలో భాగంగా మంథని జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 42 విద్యార్థినులకు, పి.ఇ.టి శ్రీనివాస్, ఇద్దరు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఖానాపూర్ బ్లాక్ 268 శివరాం మొసళ్ల అభయారణ్యాన్ని విద్యార్థులకు సందర్శింపజేశారు.విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణ,పర్యావరణ సమతుల్యతలో అడవులు పోషిస్తున్న కీలక పాత్రపై అటవీ శాఖ సిబ్బంది వివరించారు. ప్రకృతిని చిన్నతనం నుంచే ప్రేమించాలని, అడవులను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్ కుమార్, ఖానాపూర్ సర్పంచ్ ఎస్. అరుణ, వార్డు సభ్యులు, జె. తిరుపతి, జి. కొమురయ్య, పి. దేవదాస్, ఎఫ్ఎస్ఓలు ఎం. నర్సయ్య, హెచ్. మంగిలాల్, రహమతుల్లా, ఎండీ. అమీరుద్దీన్, ఎస్.కె. నహీదా పర్వీన్, ఎం. శ్రీకాంత్, ఏ. మాధురి, పి. రజిత, మేహరాజ్, ఎస్. ప్రదీప్, అక్తర్ పాషా, టి. రామ్ సింగ్ అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సూదగాని యాదగిరి మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ ఎస్ జిల్లా నాయకులు తోటరామారావు






ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 46వ డివిజన్ నివాసితులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ దడవాయుల సంఘం సభ్యులు కోశాధికారి బాధ్యతలు నిర్వహిస్తున్న సూదగాని మల్లికార్జున్ తండ్రిసూదగాని యాదగిరి గురువారం పరమపదించారు. వారి అకాల మరణ వార్త తెలుసుకున్న జిల్లా బిఆర్ ఎస్ నాయకులుతోట రామారావు వారి నివాసానికి వెళ్లి ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి శోకసముద్రంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పించి యాదగిరి పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం నుంచి నివాళులర్పించారు.తదనంతరం వారి లేని లోటును తీర్చలేమని దహన సంస్కరణ నిమిత్తం మానవీయ కోణంలో 10,000 రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు మోటే కుమార్, భీరేష్, లింగారెడ్డి, చేతి కృష్ణ బాబా, కిషన్ నాయక్ రవీందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన



నూతి సత్యనారాయణ గౌడ్ ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాలు స్వీకరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి స్వయంగా వినతి పత్రాలు స్వీకరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా



కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత దరఖాస్తులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు సౌజన్యంతో అధికారులకు విన్నవించిన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, మలీదు హైమావతి, కిలారు అనిల్,కల్వకుంట్ల గోపాల్, ముక్రంఅలీ ఖాన్, కొట్టే రాజశేఖర్, దేవత్ శంకర్ నాయక్, యాసబోయిన శ్రీశైలం,నాగటి చంద్రశేఖర్,చింతమల్ల రవి, నర్రా భద్రకాళి, ఆజ్గర్ ,పువ్వాడ పార్థసారథి,వెంకట్రావు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

గేదెలు డీకొని సెక్యూరిటీ గార్డు కు తీవ్ర గాయాలు

- పట్టించుకోని మార్కెట్ శాఖ అధికారులు

- తాను పెట్టిన పెట్టుబడైనా ఇవ్వాలని వేడుకోలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: విధుల లో ఉండగా ఓ వాహనం చెకోపోస్టు వద్ద వాహనం ఆగకుండా వెళ్తుండటంతో బైక్ పై వెంబడించారు. గేదెలు డీకొని వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డు మారగాని వీరబాబు కు తీవ్ర గాయాలైయ్యాయి. సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని కనీసం తాను పెట్టిన పెట్టుబడైనా అందించాలని వేడుకుంటున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం పరిధిలోని పైనంపల్లి వద్ద చెకోపోస్టు లో సెక్యూరిటీ గార్డు గా విధులు నిర్వహిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం చెకోపోస్టు వద్ద విధులు నిర్వహిస్తుండగా రాత్రి సమయంలో ఓ వాహనం పై అనుమానం రావటంతో బైక్ పై వెంబడిస్తుండగా గేదెలు తగిలి రోడ్డు పై పడ్డారు. దీంతో తీవ్ర గాయాలైయ్యాయి. ప్రస్తుతం ఖమ్మం లోని ఓ ప్రవేట్ హస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. కాగా నేటి వరకు సంబంధిత శాఖ అధికారులు కనీసం పరామర్శించలేదని ఏం జరిగిందని కూడ ఆడగలేదని బాధితుడు వాపోయాడు. చెకోపోస్టు నిర్మాణం కొరకు రూ.1.50 లక్షలను అందినకాడికల్లా అప్పులు చేసి. టోల్ గేట్ వద్ద నిర్మించారు. కనీసం ఆ బిల్లులు కూడ ఇవ్వలేదని వాపోయారు. తెచ్చిన అప్పులకు ప్రతీ నెలా వడ్డీ ని తాను సొంతంగా కడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే చెకోపోస్టు నుంచి టార్గెట్ కు మించి దాదాపులక్షల ఆదాయం ను సమకూర్చారు. కాగా ప్రమాద సమయంలో కూడ సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు రావాల్సిన బకాయిలు వెంటనే ఇవ్వాలని అదే విధంగా వేతనాలు అందించాలని కోరారు. ఈ విషయం పై మార్కెట్ కమిటి అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

యుద్ధప్రాతిపదికన తాగునీటి సరఫరా పునరుద్ధరణ

మున్సిపల్ పరిధిలోని ప్రజలకు తప్పిన తాగునీటి ఇబ్బందులు

- మరమ్మతులకు గురైన పాత ట్రాన్స్‌ఫార్మర్‌కు త్వరలోనే శాశ్వత సర్దుబాటు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా యుద్ధప్రాతిపదికన నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు మేయర్ మూడ్ గణేష్ తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29 డివిజన్లకు త్రాగునీరు సరఫరా చేసే ఇల్లందు క్రాస్ రోడ్డులోని ఫిల్టర్ బెడ్ లోని విద్యుత్ సరఫరా ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో ఈ సమస్య తలెత్తింది. ఈ విషయం తెలుసుకున్న మేయర్ వెంటనే ఫిల్టర్ బెడ్ ను సందర్శించి పరిస్థితిని సమీక్షించడంతో పాటు, అక్కడ జరుగుతున్న పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మత్తుల చేసి మళ్లీ బిగించేందుకు ఆలస్యం అయ్యే పరిస్థితులు ఉండటంతో, ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆయన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నుంచి తాత్కాలికంగా మరో ట్రాన్స్ఫార్మర్ తెప్పించి, ఇక్కడ బిగించి నీటి సరఫరామాను పునరుద్ధరించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మరమ్మతులకు గురైన పాత ట్రాన్స్ఫార్మర్ను కూడా త్వరలోనే పూర్తిగా బాగు చేయించి తిరిగి బిగిస్తామని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో నీటి సమస్యలు రాకుండా ఎమ్మెల్యే కూనంనేని కృషితో కొత్తగూడెం కార్పొరేషన్ కు అమృత్ పథకంలో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో నీటి పథకాలు, ఇతర నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని, త్వరలోనే ఈ పథకం పూర్తిగా అందుబాటులోకి వస్తుందని ఆయన వివరించారు. మేయర్ వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది వున్నారు.



కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్జాల్ గ్రామనికి చెందిన కుమ్మరి బాలమని,గుమ్మదయ్య,వద్దె జంగమ్మ, జంగయ్య,యాస్మిన్ హబీబ్,సూరెడ్డి జ్యోతి,రాజేందర్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్ తలకొండపల్లి తహసీల్దార్ రమేష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్,బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు వానరాశి వెంకటేష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.....

ఖమ్మం మైనర్ బాలిక ఘటనపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

-ఖమ్మం జిల్లాలో 12 సంవత్సరాల మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన!



నేటిశుభోదయ:తలకొండపల్లి:ఖమ్మం మైనర్ బాలిక ఘటనపై రాజకీయ నాయకుల మౌనం ఎందుకు?హ్యూమన్ రైట్స్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...మొన్న ఒక పోక్సో కేసు విషయంలో కొందరు రాజకీయ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు పెద్ద ఎత్తున స్పందించారు. అయితే ఇప్పుడు ఖమ్మం జిల్లాలో 12 సంవత్సరాల మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన విషయంలో అదే స్థాయిలో స్పందన కనిపించకపోవడం ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఒక చిన్నారి జీవితాన్ని నాశనం చేసే స్థాయిలో జరిగిన ఈ ఘటనపై రాజకీయ పార్టీలు, మహిళా నాయకులు,సామాజిక సంస్థలు మరియు ప్రజాప్రతినిధులు తమ వైఖరిని స్పష్టంగా చెప్పాలి. బాధితురాలు ఏ కులానికి చెందినదైనా, ఏ వర్గానికి చెందినదైనా, ఆమె ముందుగా మన సమాజంలోని ఒక ఆడబిడ్డ.తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ వంటి మహనీయురాలి పోరాటాలను గౌరవంగా స్మరించుకునే వారు, నేడు ఒక చిన్నారి న్యాయం కోసం కూడా అదే స్థాయిలో గళం విప్పాలి.మహిళల హక్కులు, బాలికల భద్రత గురించి మాట్లాడే నాయకులు ఈ ఘటనపై ఎందుకు మౌనంగా ఉన్నారనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి.నేరస్థుడు ఎవరు అయినా, అతనికి రాజకీయ పార్టీ, హోదా లేదా ప్రభావం అడ్డుగా రాకూడదు. పోలీసులు వేగంగా చర్యలు తీసుకుని నిందితుడిని చట్టం ముందు నిలబెట్టాలి.అలాగే బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.బాలికలపై జరిగే నేరాల విషయంలో ఎంపిక చేసిన స్పందనలు కాకుండా,ప్రతి ఘటనపై ఒకే విధమైన న్యాయం మరియు ఒకే విధమైన ఖండన ఉండాలి.అప్పుడే సమాజం నిజమైన సమానత్వాన్ని విశ్వసిస్తుంది."బాధితురాలు ఎవరి కూతురైనా సరే, న్యాయం ఒకటే కావాలి. రాజకీయాలు కాదు,బాధితురాలికి న్యాయం ముఖ్యం.మని " హ్యూమన్ రైట్స్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

ఖమ్మం సాగునీటి ప్రాజెక్టులపై తుమ్మల ప్రత్యేక దృష్టి

- మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష

- ప్రాజెక్టు పనుల వేగవంతానికి ఆదేశాలు- రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలనిస్పష్టీకరణ- 74 ఎకరాల భూమి సేకరిస్తే లక్ష ఎకరాలకు సాగునీరు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగునీటి అవసరాలను తీర్చి, వ్యవసాయ అభివృద్ధికి బాటలు వేసే కీలక ప్రాజెక్టుల పూర్తికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల సమస్యలను ఇప్పటికే లేఖ ద్వారా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తాజాగా గురువారం హైదరాబాద్ జలసౌధలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నీటి పారుదల అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం ఇంచార్జీ మంత్రి వాకటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.సమావేశంలో జిల్లాలో సాగునీటి విస్తరణ, వ్యవసాయాభివృద్ధి, నీటి భద్రతకు కీలకమైన సీతమ్మసాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు, సీతారామ ఎత్తిపోతల పథకంలోని జూలూరుపాడు టన్నెల్, వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ, పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ, ఎస్ఆర్ఎల్పీ ప్యాకేజీ--10 భూసేకరణ అంశాలపై విస్తృతంగా చర్చించారు.



- సీతమ్మసాగర్‌కు అనుమతుకు అడ్డంకులు

36.57 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మితమవుతున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులు సుమారు 60 శాతం పూర్తయ్యాయని, అయితే ఎన్‌జీటీ వ్యవహారం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో పనులు నిలిచి పోయాయని మంత్రి ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7.85 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు 282 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్‌జీటీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

జూలూరుపాడు టన్నెల్‌కు ప్రాధాన్యం

సీతారామ ఎత్తిపోతల పథకంలో కీలక భాగమైన జూలూరుపాడు టన్నెల్ పనులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ పనులు పూర్తయితే ఇల్లందు, ఖమ్మం, పాలేరు ప్రాంతాలకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని మంత్రి వివరించారు. భూసేకరణ, అటవీ శాఖ అనుమతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

వెంకమ్మ చెరువు కాలువకు రూ.8 కోట్లు

2008లో ప్రారంభమైన వెంకమ్మ చెరువు వరద ప్రవాహ కాలువ ఇంకా పూర్తికాకపోవడంతో గిరిజన రైతులు, ఆయకట్టు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 72 ఎకరాల భూమిని రైతులు ఇచ్చేందుకు అంగీకరించిన నేపథ్యంలో భూసేకరణ కోసం రూ.8 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాలువ పూర్తయితే ఐదు మైనర్ ఇరిగేషన్ చెరువులు నిండి పరిసర గ్రామాలకు ప్రయోజనం చేకూరనుంది.

పెద్దవాగు పునరుద్ధరణకు నిధులు

గత ఏడాది జూలైలో దెబ్బతిన్న పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు ఇంకా పూర్తి కాలేదని, ఇందుకు అవసరమైన రూ.3.20 కోట్ల ఆర్థిక అనుమతి ఫైనాన్స్ శాఖ వద్ద పెండింగ్‌లో ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేయాల్సిన రూ.16 కోట్ల వాటాను త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్షలోనూ ఈ అంశంపై అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు.

సత్తుపల్లి ట్రంక్ కాలువకు 74 ఎకరాలే అడ్డంకి

యాటలకుంట టన్నెల్--సత్తుపల్లి ట్రంక్ కాలువ పనుల్లో భాగంగా నాగుపల్లి గ్రామ పరిధిలో 74 ఎకరాల భూసేకరణ కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల, న్యాయపరమైన సమస్యలను త్వరగా పరిష్కరించి భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. కేవలం ఈ 74 ఎకరాల భూమి సేకరణ పూర్తయితే ఈ సాగు సీజన్‌లోనే లక్ష ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

- రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలి

జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను రెండు నెలల్లో పూర్తి చేసి సంబంధిత శాఖలకు భూములను అప్పగించాలని మంత్రి తుమ్మల స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణ పనుల్లో జాప్యానికి తావులేకుండా అధికారులు, కాంట్రాక్టు సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఖమ్మం జిల్లాలో సాగునీటి రంగానికి వ్యూహాత్మక ప్రాధాన్యం ఉన్న ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు నీరందడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకత పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు.


పురుషోత్తపట్నం భూములన్ని రామాలయానికి చెందుతాయి

: ఐటీడీఏ పీవో




చింతూరు, నేటి శుభోదయ ::: ఎటపాక మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలోని భూములన్ని భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయానికి చెందుతాయని చింతూరు ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వాల్ పేర్కొన్నారు. గురువారం చింతూరు పిఓ కార్యాలయం లో పి ఓ,శుభం నోక్వాల్,,ఓ ఎస్ డి శ్రీ పంకజ్ కుమార్ మీనా, దేవస్థాన ఈవో శ్రీ కె దామోదర్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామస్వామి దేవస్థాన భద్రాచలం భూములు సంబంధించి పురుషోత్తపట్నం గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో మాట్లాడుతూ 1968 సంవత్సరం లో రాజమండ్రి డిస్టిక్ కోర్ట్ లో ఈ భూములు అన్నియు సీతారామ దేవస్థానం చెందినవని కోర్టు తీర్పు ఇచ్చినదని, కావున ఈ భూములన్నీ రామాలయానికి చెందుతాయని పేర్కొన్నారు.. గ్రామస్తులతో పురుషోత్తం పట్టణంలో ఎటువంటి కొత్త బిల్డింగ్ నిర్మాణాలు చేయకూడదని, అలాగే పాత బిల్డింగులు రిపేర్ చేయించుకోవచ్చునని తెలిపారు . ఆ భూములపై యజమాన్య హక్కులు ఎవరికి ఉండవని అన్నారు. ఆ భూమిపై శిస్తు వెంటనే నివసించే వారందరూ చెల్లించాలని.ఐ టిడిపి ఓ సమావేశమైన రైతులకు తెలియజేశారు. ఈ భూములపై ఒక కమిటీ ను ఏర్పాటు చేయడం జరిగినదని,ఆ కమిటీలో ఎమ్మార్వో, ఎంపీడీవో, సబ్ ఇన్స్పెక్టర్,పంచాయతీ సెక్రెటరీ,విఆర్వో లతో కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కమిటీ ప్రతి నెల రెండుసార్లు గ్రామాన్ని సందర్శిస్తారని పేర్కొన్నారు. కమిటీ నిర్ణయాలకు లోబడి గ్రామస్తులు ఉండాలని, ఎవరైనా ఉల్లంఘించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పిఓ , ఓఎస్డీ గ్రామస్తులను హెచ్చరించారు..

ఏన్కూర్ ఎంఈఓగా వాసవి దేవి నియామకం



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల ఇన్‌చార్జ్ ఎంఈఓగా వాసవి దేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎంఈఓ నాగిరెడ్డి పదవీ విరమణ చేయడంతో, ఆ బాధ్యతలను వాసవి దేవికి అప్పగిస్తూ ఆర్జేడీ మదన్ మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం వాసవి దేవి మాట్లాడుతూ.... మండలంలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. అలాగే, విద్యాశాఖ పరంగా అమలవుతున్న పథకాలు క్షేత్రస్థాయిలో అందరికీ అందేలా చూడటంతో పాటు, ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ మండలంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొని ఆమెకు అభినందనలు తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈనెల 21న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం కరపత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి,చిన్నారి హాస్పిటల్ అధినేత కే వి కృష్ణారావు తో కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు ,25 వేల పెన్షన్, గౌరవం కోసం జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నక్క మహేష్, చందర్ నాయక్, మీసాల మహేష్ పాల్గొన్నారు.

సైనిక కార్యాలయాన్ని పరిశీలించిన బ్రిగేడియర్ ఎన్ ఆర్ బాబు




ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం జిల్లా రీజినల్ సైనిక్ వెల్ఫేర్ ఆఫీసుకు రాజ సైనిక్ నుండి బ్రిగేడియర్ ఎన్ఆర్ బాబు గురువారం సందర్శించారు. ఆయన ఖమ్మం జిల్లా సైనికుల ఆఫీస్ ను చెక్ చేసి మాజీ సైనికులతో కలిసి మాట్లాడి వారి అవసరాలను , అభివృద్ధిని తెలుసుకొని వాటికి కావాల్సిన గైడ్లైన్స్ ను తెలియ జేశారు .కొత్తగా నిర్మించిన భవనాన్ని చూసి కూడా ఆయన సంతోషించారు. వారి సమస్యలను త్వరలోనే పరిష్కరించి రాష్ట్రంలో ఉన్న సైనికులు అందరికీ ఎటువంటి ప్రయోజనాలు కావాలో వాటి గురించి అభివృద్ధి చేపిస్తామని ఆయన మాటిచ్చారు.గ్యాలంట్రీ అవార్డు గ్రహీతలను సన్మానించి వారికి రావలసిన బెనిఫిట్స్ గురించి మాట్లాడారు. ఎవరికైతే ఐడెంటి కార్డ్స్ లేకుండా ఉన్నటువంటి మహిళలకు ఐడెంటి కార్డు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ అభ్యర్థులు సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖర్ , సుభాని , కృష్ణమూర్తి , ఎస్ ఎమ్ అరుణ్ , హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల కుటుంబానికి చేయూతనందించిన వైరా పట్టణ పోలీసులు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు జయలక్ష్మి(47) పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడుతుండగా ఆమె చెల్లెలు మోదుగు కృపావతి (40) మోదుగు యేసుమణి (36) కూడా మానసిక దివ్యాంగులు. వీరిద్దరి మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో వీరి పోషణ భారం కూడా పోలియోతో బాధపడుతున్న దివ్యాంగురాలు అయిన జయలక్ష్మి పై పడింది. తల్లిదండ్రులు చనిపోవడంతో తన ఇద్దరు మానసిక దివ్యాంగులైన చెల్లెలు ఆలనా పాలన జయలక్ష్మి చూసుకుంటుంది వీరికి దివ్యాంగుల పెన్షన్ వస్తున్నప్పటికీ వైద్యము ఇతరత్రా అవసరాలకు ఇబ్బందులు పడటంతో కొంతవరకు కుటుంబానికి దిక్కైన జయలక్ష్మి టైలరింగ్ తో తన ఇద్దరు సోదరీమలతో కలిసి కుటుంబ భారాన్ని నెట్టుకుంటూ వస్తుండగా ఇటీవల కాలంలో టైలరింగ్ చేయడం కూడా ఇబ్బందికరంగా మారింది. తమ కుటుంబం యొక్క దయనీయమైన పరిస్థితిని చూసి దాతలు ఎవరైనా ఆదుకోవాలని ఉపాధి కల్పించాలని ఇటీవల పత్రికా ముఖంగా తెలియజేయడంతో ఇట్టి విషయం వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు దృష్టికి రావడంతో దివ్యాంగులైనటువంటి ఈ కుటుంబానికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో తన మిత్రుడు ప్రవాస భారతీయుడు కెనడా వాసి అయిన ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన నెమలి పూరి సీతారామారావు ఆర్థిక సహకారంతో వీరికి ఫ్లోర్ మిల్లు(పిండి మిల్లు)కొనుగోలు చేసి వారికి తాత్కాలిక జీవనోపాధి కోసం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ పాలడుగు గ్రామంలో ఎటువంటి పిండి మిల్లు లేకపోవడంతో తన ఇంటి వద్దనే ఉండి జీవనోపాధి పొందెందుకు వీలుగా ఆమె అభీష్టం మేరకు పిండి మిల్లును అందించామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మోదుగు జయలక్ష్మి సోదరీమణులు ఎన్ఆర్ఐ సీతారామారావు కు, వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఉప్పానమోని తిరుపతయ్య ముదిరాజ్



నేటిశుభోదయ:తలకొండపల్లి కల్వకుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే నారాయణ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన ఉప్పానమోని తిరుపతయ్య ముదిరాజ్ సర్పంచి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నయని తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తిరుపతయ్య ముదిరాజ్ తెలిపారు,

ఇంటి నిర్మాణానికి సామాగ్రి వితరణ చేసిన జమాల్ ఖాన్



చింతూరు, నేటి శుభోదయ ::: గాలిదుమారం తో ఇల్లు కోల్పోయిన ఆదివాసి కుటుంబానికి ఆయుర్వేద వైద్యులు జె కే సి టి చైర్మన్ జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామాగ్రిని గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. మండలంలోని ముకునూరు లో గత కొద్ది రోజుల క్రితం పూజారి బుల్లమ్మ అనే ఆదివాసి గిరిజన మహిళ ఇల్లు ప్రమాదవశాత్తు గాలి దుమారానికి కుప్పకూలి సర్వం కోల్పోయింది .ఈ విషయాన్ని గ్రామస్తులు జే కే సి చైర్మన్ జమాల్ ఖాన్ కు పూజారి బుల్లెమ్మ పరిస్థితిని వివరించారు. ఆయన దానికి స్పందించి ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంటు రేకులను ఇనుప పైపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు,దుర్గారావు,సత్తిబాబు పాల్గొన్నారు.

బీఎల్ వో లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: బీఎల్ వో లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సదానందం సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బీఎల్ వోలకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్.ఐ.ఆర్. ఓటరు జాబితా ప్రత్యేక కార్యక్రమం అన్నారు. ఓటరు జాబితాలోని తప్పులను సరిచేయటం, డూప్లికేట్ పేర్ల ను తొలిగించటం, మరణించిన వారి పేర్లు ను తొలిగించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో చేర్చాలని . సూచించారు. ఈ నెల 15 నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి జూలై 26 వరకు బీఎల్ వో లుఇంటింటా సర్వే చేపట్టాలని సూచించారు. ప్రతీ బీఎల్ వో లు గ్రామ సభలో సర్ కార్యక్రమం గురించి మాట్లాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సర్ కార్యక్రమం ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్స్ అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూధనరావు, బీఎల్ వో లు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేసి లైబ్రరీ సేవలు అందు బాటులోకి తేవాలి

- విజ్ఞానాన్ని పెంపొందించేవే గ్రంధాలయాలు - తిరుమలాయపాలెం లైబ్రరీలో విద్యార్థులు, పాఠకులతో ముచ్చటించి పలు సలహాలు, సూచనలు స్వీకరించిన చైర్మన్ - నేలకొండపల్లి లైబ్రరీ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన లైబ్రరీ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా



ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: గ్రంధాలయ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు, విద్యార్థులకు, పాఠకులకు, పోటీపరీక్షలకు సంసిద్ధమవుతున్న నిరుద్యోగులకు లైబ్రరీ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా అన్నారు.. గురువారం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రశీలో నిర్మాణం లో ఉన్న లైబ్రరీ భవనశీను ఆయన సందర్శించి, లైబ్రరీ భవన నిర్మాణ పనులు పనులను ఆయన పర్యవేక్షిం చారు. 57 లక్షల రూపాయలతో నూతన హంగులతో నిర్మిత మవుతున్న గ్రంథాలయ భవనం, అత్యాధునిక పరికరాలతో అన్ని విభాగాల పుస్తకాలతో పోటీ పరీక్షలకు సంసిద్ధ మవుతున్న నిరుద్యోగులకు ఈ గ్రంథాలయం గొప్ప వరంగా మారనుందని, నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు లైబ్రరీ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ ఖాదర్ బాబా ఆదేశించారు. విజ్ఞానాన్ని పెంపొందించేవే గ్రంథాలయాలు అని ఆయన అన్నారు. తిరుమలాయపాలెం లైబ్రరీలో పాఠకులతో ఆయన కాసేపు చర్చించారు. వారి సలహాలు సూచనలను చైర్మన్ ఎండి ఖాదర్ బాబా పరిష్కరించారు.

పర్యావరణ పరిరక్షణ కోసం అమ్మ పేరుతో ఒక మొక్క



కూసుమంచి, నేటి శుభోదయ ::: కూసుమంచి మండల ఆధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతి ఆధ్వర్యంలో భారతదేశ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ పేరిట మొక్క నాటాలి అని దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు కూసుమంచి మండలం కేంద్రంలో 186 వ బూత్ లో 8 వ వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి మొక్కలు నాటడం జరిగింది .

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, వీరెల్లి లక్ష్మయ్య , జిల్లా నాయకులు మల్లారెడ్డి , కూసుమంచి ఐదవ వార్డు సభ్యులు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ , అనంతు ఉపేందర్ గౌడ్, బద్దం వెంకట్ రెడ్డి , మోతిలాల్ గుండా విజయ పాల్ రెడ్డి ఆడేపూ మధు అదేవిధంగా ఆ ఊరు గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

మూతపడిన ఎస్సీ హాస్టల్

పేద విద్యార్థుల చదువులకు అడ్డంకి

(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 11:రెండేళ్లుగా నిలిచిన వసతి గృహ సేవలు సిరికొండ మండలంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహం గత రెండేళ్లుగా మూతపడటంతో పేద విద్యార్థుల విద్యాభ్యాసం తీవ్రంగా దెబ్బతింటోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2015లో ప్రారంభమైన ఈ హాస్టల్ ద్వారా మండలంలోని అనేక గ్రామాల విద్యార్థులు లబ్ధి పొందగా, 2024 తర్వాత సేవలు నిలిచిపోయాయి.

చదువుకు దూరమవుతున్న విద్యార్థులు

వసతి సౌకర్యం లేకపోవడంతో దూర ప్రాంతాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం కష్టంగా మారింది. కొందరు విద్యార్థులు చదువు మానేసి కూలి పనులకు వెళ్తుండగా, మరికొందరు ఇంటి వద్దే ఉండిపోతున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు.

మండల కేంద్రంలో కొత్త హాస్టల్‌కు డిమాండ్

ప్రస్తుతం ఉన్న హాస్టల్ మండల కేంద్రానికి దూరంగా



ఉండటంతో గతంలో కూడా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల సమీపంలో కొత్త ఎస్సీ బాలుర వసతి గృహం నిర్మిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి

మూతపడిన హాస్టల్‌ను పునఃప్రారంభించడంతో పాటు మండల కేంద్రంలో అన్ని వసతులతో కొత్త భవనం నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

యోగా కార్యక్రమం విజయవంతం



ఖమ్మం, నేటి శుభోదయ :: ఈనెల 21 న అంతర్జాతీయ 12వ యోగ దినోత్సవ సందర్భంగా ఐడిఓసి లోని అన్ని కార్యాలయాల సిబ్బంది అందరూ కూడా గురువారం సాయంత్రం 4.00 గంటల నుండి 5.00 గంటల వరకు యోగ క్లాసులలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. రామమూర్తి, కలెక్టరేటివ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కారుమంచి శ్రీనివాసరావు హాజరైనారు. యోగ శిక్షకులు ఎస్.కె. బహదరలి, వి. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఐడిఓసి లోని సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఖమ్మం జిల్లా నూతన మత్స్యశాఖ ఏడీగా మల్లేశం బాధ్యతలు

- నూతన ఏడీ మల్లేశంకు ఘన సన్మానం- మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్ష- పలు మండలాల చైర్మన్ల శుభాకాంక్షలు - ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి : మల్లేశం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా మత్స్యశాఖ నూతన అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)గా మల్లేశం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు మండలాల మత్స్య సహకార సంఘాల చైర్మన్లు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ నూతన ఏడీ మల్లేశంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అడక్ కమిటీ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన విభాగం చైర్మన్ కృష్ణ ముదిరాజ్‌తో పాటు పలు మండలాల మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. నూతన బాధ్యతల సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

పుట్ట మధుకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

బీఆర్ఎస్ నేతల హెచ్చరిక



ముత్తారం,నేటి శుభోదయ:జూన్ 11:మంథని మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ముత్తారం మండల బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు.అడవిశ్రీరాంపూర్ గ్రామంలో జరిగిన ఆత్మహత్య ఘటనకు సంబంధించి బాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇప్పించేలా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధ్యవర్తిత్వం వహించి బాండ్ పేపర్‌పై ఒప్పందం కుదిర్చిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ప్రజలను మోసం చేసిన వారు పుట్ట మధుకర్ వంటి ప్రజానాయకుడిపై విమర్శలు చేయడం తగదన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణ గౌడ్‌పై నమోదైన కేసు పూర్తిగా రాజకీయ కుట్రలో భాగమేనని ఆరోపించారు.అధికార పార్టీని ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.మంథని నియోజకవర్గంలో దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న నాయకులు చేయలేని అభివృద్ధిని పుట్ట మధుకర్ తన హయాంలో సాధించారని పేర్కొన్నారు.

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే నాయకుడు పుట్ట మధుకర్ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆయనను కంటికి రెప్పలా కాపాడుకుంటారని, రానున్న ఎన్నికల్లో ఆయన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి,దళిత నాయకుడు ఊట్ల శ్రీనివాస్,ముత్తారం సర్పంచ్ సుదాడి రవీందర్ రావు,మాజీ పిఏసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ నూనె కుమార్,పోతుపెద్ది రమణారెడ్డి,నాంపాని సమ్మయ్య,కురాకుల ఓదెలు,గట్టు రమేష్,చల్ల సమ్మయ్య,గాదం ప్రవంతి శ్రీనివాస్,అలువోజు రవీందర్,గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం లోని లాడ్జీల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



భద్రాచలం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారు జామున 12.30 గంటల నుండి 5.00 గంటల వరకు భద్రాచలంలోని లాడ్జీలు, బస్టాండ్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అనుమానిత వ్యక్తులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల ధ్యేయంగా సోదాలు చేపట్టామని డిఎస్పి అరుణ్ కుమార్ తెలిపారు. భద్రాచలం పట్టణంలోని మొత్తం 62 లాడ్జిలతో పాటు స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ఈ తనిఖీలు కొనసాగాయి. ఫింగర్ ప్రింట్ డివైస్లులు, డాగ్ స్క్వాడ్ బృందాలతో లాడ్జిలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సోదాల సమయంలో లాడ్జిల్లా యజమానులు, మేనేజర్లు, సిబ్బంది యొక్క పూర్తి వివరాలు సేకరించి, లాడ్జిలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సీసీ టీవీ ఫుటేజ్ కనీసం 2 నెలల పాటు బ్యాకప్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, లాడ్జి వెలుపల రహదారిపై వచ్చి పోయే వాహనాల కదలికలను స్పష్టంగా రికార్డు అయ్యేలా కెమెరాలను రోడ్డు వైపు అమర్చాలని ఆదేశించారు. పట్టణ ప్రజల భద్రత దృష్ట్య ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించినట్లయితే పోలీస్ వారికి తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్ నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో స్టెమ్ స్పార్క్ విజయభేరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనగర్ కాలనీ స్టెమ్స్పార్క్ విద్యార్థులకు గురువారం ప్రకటించిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సంప్లిమెంటరీ-2026 పరీక్ష ఫలితాలలో ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్స్పార్క్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభకనబర్చి సత్తా చాటినట్లు కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్రావు తెలిపారు. గురువారం ప్రకటించిన ఫలితాలలో ప్రథమ సంవత్సరం ఎంపి.సి విభాగంలో 470 మార్కులకు గాను ఎ. లక్ష్మీచంద్ర 468, సి. హెచ్. హాసిని 468, జి.గణేష్ 468, కె.గాయత్రి తన్విష 468, ఎన్.సలైఖ్య 468, బి.ప్రతిభ 467, డి. మనోజ్ 467, జి. ధనుష్ కుమార్ 467, పి. లక్ష్మీ శరత్చంద్ర 467, ఎస్.కె. మహమ్మద్ యాసిన్ 467, పి.శ్రావ్య 467, డి.భవ్య 466, సీ. హెచ్.వెంకటసాయి శబరి 466, డి. అఖిల్ 466, జి. గాయత్రి 466, జి. అనీష్ రెడ్డి 466, బి.విశాలాక్షి 466 మార్కులు సాధించినట్లు తెలిపారు. కేవలం 100 మంది విద్యార్థులలో 460కు పైగా 45 మంది, 450కు పైగా 70 మంది, 400లకు పైగా 98 మంది సాధించినట్లు తెలిపారు. పోటీ పరీక్షలలో విజయమే లక్ష్యంగా కళాశాల స్థాపించి సామాన్య విద్యార్థులతో అసామాన్య ఫలితాలను సాధించినట్లు తెలిపారు. జె.ఈ.ఈ అడ్వాన్స్, జె.ఈ.ఈ మెయిన్స్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలలో కూడా తమ విద్యార్థులు సత్తా చాటారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను స్టెమ్స్పార్క్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్రావు, కొండా కృష్ణవేణి లు అభినందించారు.

మండలం లో పారదర్శకంగా ఎస్.ఐ.ఆర్ ను నిర్వహించుట కొరకు బూతు స్థాయి అధికారుల సమావేశం



తిరుమలాయపాలెం జూన్ 11 నేటి శుభోదయ:ఎస్.ఐ.ఆర్ పై బూత్ స్థాయి అధికారుల కు, సూపర్ వైజర్లకు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించినారు. సన్నాహక సమావేశంలో తహశీల్దారు జి.లూథర్ విల్సన్ మాట్లాడుతూ తగు సూచనలు చేసారు.2025 ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరు, వారి పేరును 2002 లో ఉన్న వారి ఓటుకు (లేదా) వారి తల్లిదండ్రుల ఓటుకు తప్పక జత చేయాలి అని తెలియ చేసారు.దీని కొరకు ఓటర్లను చైతన్య పరచాలని అలాగే ప్రతి ఓటరు వారి గ్రామం లోని బూత్ స్థాయి అధికారుల ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్, డిప్యూటీ తాసిల్దార్ సుధీర్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ లు, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

రాములు కు నివాళులు అర్పించిన మనీషా లక్ష్మీ మదన్ లాల్



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వైరా హనుమాన్ బజార్‌లోని దివంగత బత్తుల రాములు 'దిశ' (దినకర్మ) కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బానోత్ మనీషా, లక్ష్మి మదన్‌లాల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా మాజీ పట్టణ అధ్యక్షులు అప్పం సురేష్ కిరణ్, బీఆర్ఎస్ రెండో వార్డు నాయకుడు బత్తుల శ్రీనుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు పాల్గొన్నారు.

త్తుల లక్ష్మీ కి నివాళులు అర్పించిన మనీషా లక్ష్మీ మదన్ లాల్



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వైరా హనుమాన్ బజార్‌లోని దివంగత బత్తుల లక్ష్మీ దిశ (దినకర్మ) కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బానోత్ మనీషా, లక్ష్మి మదన్‌లాల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా మాజీ పట్టణ అధ్యక్షులు అప్పం సురేష్ కిరణ్, బీఆర్ఎస్ రెండో వార్డు నాయకుడు బత్తుల శ్రీనుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసం మహిళ ఖాతాల

నుంచి రూ.16.78 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు,


కేసు నమోదు చేసిన కొత్తూరు పోలీసులు,

,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి,జూన్ 11: కొత్తూరు పట్టణానికి చెందిన ఓ మహిళ బ్యాంకు ఖాతాల నుంచి సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా రూ.16.78 లక్షలు మోసపూరితంగా బదిలీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు పట్టణంలోని మినీ సిటీలో కస్తూరిబా హాస్టల్ సమీపంలో నివాసముంటున్న శ్రీమతి అన్నే మానస (43) తన భర్త అన్నే సురేష్ బాబు భవన నిర్మాణ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారని పేర్కొన్నారు కొత్తూరులో జి౦3 అంతస్తుల భవన నిర్మాణం కోసం వాస్తు హౌసింగ్ లోన్‌ను సంప్రదించగా రూ.74 లక్షల గృహ నిర్మాణ రుణం మంజూరైంది ఇందులో భాగంగా మొదట రూ.33 లక్షలు అనంతరం 12 మే 2026న మరో రూ.26 లక్షలు ఆమె యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవింగ్స్ ఖాతాలో జమయ్యాయి అయితే జూన్ 9న ఖాతా బ్యాలెన్స్‌ను పరిశీలించగా కేవలం రూ.748 మాత్రమే మిగిలి ఉండటంతో ఆమెకు అనుమానం కలిగింది వెంటనే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తూరు శాఖను సంప్రదించి ఖాతా స్టేట్‌మెంట్‌లు తీసుకుని పరిశీలించగా మే 12 నుంచి జూన్ 9 మధ్యకాలంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె సేవింగ్స్ ఖాతా నుంచి రూ.1,000, రూ.2,000, రూ.10,000, రూ.43,000,రూ.49,000 తదితర మొత్తాలను వివిధ విడతల్లో ఆన్‌లైన్ ద్వారా ఇతర బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసినట్లు గుర్తించారు ఈ విధంగా సేవింగ్స్ ఖాతా నుంచి మొత్తం రూ.14,68,009 అక్రమంగా డెబిట్ అయినట్లు తేలింది అదేవిధంగా ఆమె యూనియన్ బ్యాంక్ కరెంట్ ఖాతా నుంచి కూడా జూన్ 5 నుంచి జూన్ 9 మధ్యకాలంలో వారి అనుమతి లేకుండా వివిధ ఖాతాలకు రూ.2,10,000 బదిలీ చేసినట్లు గుర్తించారు దీంతో రెండు ఖాతాల నుంచి కలిపి మొత్తం రూ.16,78,009ను సైబర్ నేరగాళ్లు మోసపూరితంగా బదిలీ చేసి ఆర్థిక నష్టం కలిగించినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు ఈ విషయమై బాధితురాలు జూన్ 9న సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయగా అక్నాలెడ్జ్‌మెంట్ నంబర్ 23706260040370 జారీ చేసినట్లు తెలిపారు అనంతరం స్థానిక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు సమర్పించారు బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజాసేవతో పాటు దైవసేవలోనూ

ముందంజలో వై. రవీందర్ యాదవ్

అక్కివేనిగూడ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 11:కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని అక్కివేనిగూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ రూ.30,116 నగదు విరాళాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి సూచనలు, ఆశీస్సులతో దేవాలయ నిర్మాణ కార్యక్రమానికి తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలు మరియు ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ దేవాలయం భక్తులకు ఒక పవిత్ర క్షేత్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ విరాళం అందజేసినందుకు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

జేఏసీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 11: సిద్ధాపూర్‌కు ఎటువంటి డంపింగ్ యార్డ్ రాబోదని స్థానిక ఎమ్మెల్యే నిన్న ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే. ఈ ప్రకటనతో ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విజయం ఊరికే రాలేదు. దీని వెనుక జేఏసీ నాయకుల అలుపెరుగని పోరాటం, నిరంతర శ్రమ దాగి ఉన్నాయి.ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన వెలువడిన మొదటి రోజు నుంచే జేఏసీ నాయకులు అప్రమత్తమయ్యారు. కాళ్లకు చక్రాలు కట్టుకుని తిరిగినట్టుగా.. రాత్రింబవళ్లు శ్రమించారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లోని ప్రతి గ్రామ గ్రామానికి వెళ్లారు. మాకు పదవులు అవసరం లేదు..రాజకీయాలు అవసరం లేదు..ఈ డంపింగ్ యార్డ్ మన ప్రాంతానికి రాకుంటే చాలు అని అక్కడి ముఖ్య నాయకులను, ప్రజలను కలుస్తూ డంపింగ్ యార్డ్ వల్ల కలిగే నష్టాలను వివరించి, అందరి మద్దతును కూడగట్టారు. సమస్య తీవ్రతను, ప్రజా వ్యతిరేకతను సిద్ధాపూర్ వీధుల నుంచి నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు చేర్చడంలో జేఏసీ నాయకులు వంద శాతం విజయం సాధించారు. ఒక స్థానిక సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లగలిగారంటే, ఈ పోరాటం వెనుక వారు ఎంతగా కష్టపడ్డారో, ఎంతటి నిబద్ధతతో పనిచేశారో స్పష్టంగా అర్థమవుతుంది. సిద్ధాపూర్ భవిష్యత్తును,



పర్యావరణాన్ని కాపాడటానికి నిస్వార్థంగా పోరాడిన జేఏసీ నాయకులకు ప్రజలు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

తూటాకు దయాదాక్షిణ్యాలు ఉండవు, చట్టానికి కూడా ఉండకూడదు

- నిర్భయ నుంచి నేటి వరకు ప్రతి 18 నిమిషాలకు

ఒక అత్యాచారం- ఆడబిడ్డకు భద్రత ఎక్కడ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుంటే . మనం మరోవైపు వెళ్తున్నట్లుంది మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు దేశ మనస్సాక్షిని ప్రశ్నిస్తున్నాయి. 2024లో దేశవ్యాప్తంగా 29,536 అత్యాచార కేసులు నమోదయ్యాయి. అంటే రోజుకు 80కు పైగా, గంటకు మూడు కంటే ఎక్కువ, ప్రతి 18 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక లైంగిక హింసకు గురవుతోందన్న మాట. ఇవి కేవలం గణాంకాలు కావు. ప్రతి సంఖ్య వెనుక ఒక కుటుంబం కన్నీరు, ఒక ఆడబిడ్డ చిద్రమైన భవిష్యత్తు దాగి ఉంది. అభివృద్ధి, సాంకేతిక ప్రగతి, ఆర్థిక వృద్ధి గురించి గొప్పగా చెప్పుకునే దేశంలో మహిళల భద్రత ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే ఉండటం బాధాకరం.రాష్ట్రాల వారీగా చూస్తే రాజస్థాన్ 4,871 కేసులతో మొదటి స్థానంలో ఉండగా, ఉత్తరప్రదేశ్‌లో 3,209, మహారాష్ట్రలో 3,091, మధ్యప్రదేశ్‌లో 3,061, దేశ రాజధాని ఢిల్లీలో 1,339 కేసులు నమోదయ్యాయి. మిగిలిన రాష్ట్రాల్లో కలిపి 13,765 కేసులు నమోదు కావడం పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తోంది. ఇవి కేవలం నమోదైన కేసులు మాత్రమే. కుటుంబ పరువు, సామాజిక ఒత్తిళ్లు, బెదిరింపులు, న్యాయవ్యవస్థపై భయం కారణంగా వెలుగులోకి రాని ఘటనలు ఇంకా ఎన్నో ఉన్నాయి. ప్రతి 18 నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతోందంటే అది కేవలం నేర గణాంకం కాదు. సభ్య సమాజం వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనం.2012 డిసెంబర్ 16న జరిగిన నిర్భయ ఘటన దేశాన్ని ఒక్కసారిగా మేల్కొలిపింది. లక్షలాది మంది యువత వీధుల్లోకి వచ్చి మహిళల భద్రత కోసం ఉద్యమించారు. చట్టాలు మారాయి. శిక్షలు కఠినమయ్యాయి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పడ్డాయి. అయినప్పటికీ 2017లో డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ కేసు, 2018లో కథువా బాలిక ఘటన, 2019లో దిశ ఘటన, 2020లో హాథ్రస్ ఘటన, అనంతరం వెలుగులోకి వచ్చిన పోక్సో కేసులు, మైనర్ బాలికలపై దాడులు, నకిలీ బాబాల దారుణాలు దేశాన్ని వరుసగా కుదిపేశాయి. ప్రతి ఘటన తర్వాత దేశం స్పందించింది. కొవ్వొత్తుల ర్యాలీలు జరిగాయి. సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తమైంది. కానీ బాధితుల కన్నీళ్లు ఆరకముందే ఖమ్మంలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇది ముమ్మాటికీ శిక్షర్హం దేశంలో కొందరు స్వయంఘోషిత బాబాలు, నకిలీ గురువులు భక్తి పేరుతో మహిళలను మానసికంగా వశపరచుకోవడం, బ్లాక్‌మెయిల్ చేయడం, లైంగికంగా దోపిడీ చేయడం వంటి ఘటనలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. మహిళలపై జరుగుతున్న నేరాల్లో చాలావరకు నిందితులు అపరిచితులు కాకపోవడం మరింత భయంకరమైన విషయం. ముఖ్యంగా మైనర్ బాలికలపై పెరుగుతున్న పోక్సో కేసులు, పిల్లలకు చదువు మాత్రమే కాదు, భద్రతపై అవగాహన కూడా అవసరమని ప్రతి సంఘటన చెబుతోంది. "మంచి స్పర్శ, చెడు స్పర్శ" గురించి అవగాహన కల్పించడం నుంచి, పిల్లలు భయపడకుండా సమస్యలు చెప్పగల



కుటుంబ వాతావరణం కల్పించడం వరకు ప్రతి తల్లిదండ్రి బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది

- తూటాకు దయాదాక్షిణ్యాలు ఉండవు

తారతమ్యాలు ఉండవు. చట్టం కూడా అలానే ఉండాలి. నేరస్తుడు ఎవరు? నేరస్తుడికి మతంతో సంబంధం ఉండకూడదు ఎంత ధనవంతుడు? ఏ రాజకీయ పార్టీకి చెందినవాడు? అనే తేడా లేకుండా చట్టం పనిచేసినప్పుడే బాధితుడికి న్యాయం జరుగుతుంది. విచారణల్లో జాప్యం, రాజకీయ ప్రభావాలు, శిక్షల అమలులో ఆలస్యం నేరస్తుల్లో ధైర్యాన్ని పెంచుతున్నాయి. -- "ఈ దేశంలో ఒక ఆడబిడ్డ భయపడకుండా ఎప్పుడు జీవిస్తుంది" దేశం నిజంగా అభివృద్ధి చెందిందని చెప్పాలంటే ముందుగా ఆడబిడ్డకు భద్రత కల్పించాలి. మహిళలను గౌరవించడం సంస్కారం, మహిళలకు భద్రత కల్పించడం ప్రతి ప్రతి పౌరుడి ప్రథమ కర్తవ్యం. చట్టం బలపడాలి. నేరస్తుడు భయపడాలి. ఖమ్మంలో జరిగిన దారుణ ఘటనకు నిందితుడిని కఠినంగా శిక్షించాలి బాధితురాలికి న్యాయం జరగాలి. అని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ కోరారు.

అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

- ఆహ్వాన సంఘం సమావేశంలో వక్తల పిలుపు

- వేములపల్లి వెంకట్రామయ్య (ఎఐకెఎంఎస్) జాతీయ అధ్యక్షులు- కూరాకుల నాగభూషణం డిసిసిబి మాజీ చైర్మన్ ఎం ఎస్ గోపీనాథ్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు- రవిమారుత్ విద్యావేత్త, విశ్లేషకులు


- కొల్లి సత్యనారాయణ ప్రముఖ న్యాయవాది

ఖమ్మం, నేటి శుభోదయ ::: అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) జాతీయ మహాసభలు సెప్టెంబర్ 28,29,30 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగుతున్న సందర్భంగా మహాసభల విజయవంతం కోరుతూ ఈరోజు ఖమ్మం నగరం ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కాలేజీ ఆడిటోరియంలో ఆహ్వాన సంఘం వి కోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య, ప్రముఖ గుండె వైద్యు నిపుణులు, డాక్టర్ ఎం ఎస్ గోపీనాథ్, ప్రముఖ విద్యావేత్త, విశ్లేషకులు రవి మారుత్, ప్రముఖ న్యాయవాది కొల్లి సత్యనారాయణ తదితర ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. దేశంలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు చూస్తున్నామన్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందన్నారు. వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కొంతమంది కార్పోరేట్ శక్తులకు గంపగుత్తగా అప్పగిస్తున్నారన్నారు. దేశంలో భూమి సమస్య ప్రధానంగా ఉందన్నారు. కార్పొరేట్ శక్తుల చేతిలో రైతు కీలుబొమ్మగా మారాడు అన్నారు. తన భూమిలోనే తనను జీతగాడుగా మార్చే దుర్మార్గపు రైతు చట్టాలను తీసుకువస్తున్నారన్నారు. రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశంలో రైతాంగం అనేక పోరాటాలు చేసి నల్ల చట్టాలను తిప్పికొట్టగలిగారన్నారు. భారతదేశంలో ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నారన్నారు. దేశంలో నేటికీ వ్యవసాయ రంగమే ప్రధాన రంగా ఉందన్నారు. భూమిలేని



పేదలు అనేకమంది వ్యవసాయ రంగం మీదనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు వ్యవసాయ కూలీలుగా దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు వ్యవసాయ అనేకమంది శాస్త్రవేత్తలు అధ్యయనం చేసినా, శాస్త్రవేత్త స్వామినాథన్ సిఫార్సులు కనీసం అమలు చేసే ఆలోచన కూడా లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడాల్సిన పాలకులు, ప్రభుత్వాలు దాన్ని నిర్వీర్యం చేసి భూములను కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారన్నారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. శేషులు కారిడార్ల పేరుతో భూకమతాలను దళారీ కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు పరిశ్రమలు అభివృద్ధి పేరిట భూమిని బొందల గడ్డలుగా మారుస్తున్నారన్నారు అనేక రకాల రసాయనాలతో భూమిని గాలిని నీటిని వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగ సంక్షోభాన్ని వ్యాపారంగా మార్చుకుంటున్నారన్నారు రైతును రైతు కూలీని నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు ఇంకా చర్చించాల్సి ఉందన్నారు. లోతైన విశ్లేషణ కొనసాగించాలన్నారు. ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిత్యం అన్వేషణ కొనసాగించాలన్నారు. రైతులు, కూలీలు తమ హక్కులకై పోరాటాలు రూపొందించుకోవలసిన అవసరం ఉందన్నారు. రైతాంగ ఉద్యమాలు దేశంలో అనేక ఫలితాలను తెచ్చాయన్నారు. రైతాంగ ఉద్యమాల ద్వారా లక్షలాది ఎకరాలు భూమి పంపిణీ జరిగిందన్నారు. నక్సల్బరి, శ్రీకాకుళం, తెభాగ, గోదావరి లోయ పోరాటాలు అనేక అనుభవాలను నేర్పాయన్నా. భూమికోసం అనేకమంది ప్రాణాలను త్యాగాలు చేశారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అందుకై ఖమ్మం నగరంలో జాతీయ 4వ మహాసభలను జరుపుకొని అనేక కర్తవ్యాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ జాతీయ మహాసభలను విజయవంతం చేయడం కొరకు అన్ని వర్గాల సమూహాలు సహకారాన్ని అందించాల్సి ఉంటుందన్నారు. అందుకోసం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయడం కోసం ఈ సమావేశాన్ని జరుపుతున్నామన్నారు. అనంతరం ఆహ్వాన సంఘాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మండల వెంకన్న, ప్రముఖ కవి ఎన్ తిరుమలరావు, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు ఝాన్సీ, టి పి టి ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు తాళ్లూరి వేణు, పి రామకోటేశ్వరరావు న్యాయవాది శేషగిరిరావు, టి పి టి ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబురావు, ప్రముఖ న్యాయవాది ఖాదర్ బాబా, శేషగిరిరావు, సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, గౌని ఐలయ్య, ఆదివాసి ఫోరం జాతీయ నాయకులు ముక్తి సత్యం, జడ సీతారామయ్య, ఎం డేవిడ్ కుమార్, తుపాకుల నాగేశ్వరావు, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి వై ప్రకాష్, రాష్ట్ర నాయకులు ఎం రాజేంద్రప్రసాద్, ఎస్కే కాసిం, ఎం గిరి, కే సురేష్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు పి విప్లవ కుమార్, రైతు కూలీ సంఘం నాయకులు, మీడియా ప్రముఖులు, విద్యావేత్తలు, మహిళా సంఘం నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

నిజాయితీకి మారుపేరు మారతమ్మ



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ :::నిజాయితీకి మారుపేరుగా మారతమ్మ నిలిచారని వక్తలు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం, అనంతసాగర్ గ్రామంలో పాగి మారతమ్మ సంతాప సభ గురువారం జరిగింది. ప్రఖ్యాత కళాకారుడు పాగి వెంకన్న తల్లి పాగి మారతమ్మ సంతాప సభ చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సభకు గాయకుడు పమ్మి రవి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, గాయకుడు యశ్వాల్, జర్నలిస్టు నేత చిర్ర రవి, తెలంగాణ శ్రీను, న్యాయవాదులు దేవిరెడ్డి విజయ్, నరేందర్, వీబీచారి, సంపత్, తెలంగాణ ఉద్యమకారిణి కోలా కరుణతో పాటు కళాకారులు పమ్మి రవి, రాయబారపు అర్జున్‌రావు, వెంగళ సుధాకుమారి, పెదపాక విజయ్, భద్ర, జాను, కోటి, గురవయ్య, ముత్యం, సతీష్, నరసింహారావు, జాగేటి, ఎన్‌వీ, రాంబాబు, రాజ్, ముత్తయ్య, శ్రీకాంత్, వెంకటరత్నం, హుస్సేన్, లక్ష్మణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.సభలో పలువురు కళాకారులు పాగి మారతమ్మను స్మరించుకుంటూ భావోద్వేగభరితమైన పాటలు ఆలపించారు. ఆమె జీవితం, కుటుంబానికి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ మద్దతు తెలియజేశారు.


కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట

గ్రామానికి చెందిన ఎలగనమోని చరణ్ రాజ్



నేటి శుభోదయ :ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైటర్‌మెంట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి తన ప్రతిభను చాటాడు. గతంలో 465 మార్కులు సాధించిన చరణ్ రాజ్, బైటర్‌మెంట్ పరీక్షల ద్వారా మరో మూడు మార్కులు పెంచుకోవడం విశేషం. న్యాయవాది, జర్నలిస్ట్ వై. శేఖర్ యాదవ్, విజయలక్ష్మి దంపతుల కుమారుడైన చరణ్ రాజ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో విద్యనభ్యసిస్తున్నాడు. అతని విజయంపై కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, జర్నలిస్టులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.


ధర్పల్లి నూతన ఉప తహశీల్దార్‌గా సిహెచ్ సాయిలు



(నిజామాబాద్ రూరల్ ధర్పల్లి నేటి శుభోదయ (ప్రతినిధి): ఉప తహశీల్దార్‌గా సీహెచ్ సాయిలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా నుంచి ధర్పల్లికి బదిలీ పై వచ్చారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మండల ప్రజలు తమ రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

బాలికపై దారుణానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు గోల్ తండా ఉప సర్పంచ్ షేక్ చందు



తిరుమలాయపాలెం/ జూన్ 11 / శుభోదయ:ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష ఘటనను బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు గోల్ తండా సర్పంచ్ షేక్ చందు ఖండించారు. చిన్నారి జీవితాన్ని ఛిద్రమయ్యేలా చేసిన ఇటువంటి దారుణాలకు నాగరిక సమాజంలో స్థానం లేదని పేర్కొన్నారు. ఈ ఘటనలో నిందితుడు ఏ రాజకీయ పార్టీకి చెందినవాడైనా, ఎంతటి ప్రభావశీలుడైనా చట్టం ముందు తలవంచాల్సిందేనని స్పష్టం చేశారు నేరానికి పార్టీ రంగు ఉండదని, నేరస్థుడు కేవలం నేరస్థుడేనని ఆయన వ్యాఖ్యానించారు. బాధిత బాలికకు మెరుగైన వైద్యం, పూర్తి భద్రతతో పాటు న్యాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని షేక్ చందు పేర్కొన్నారు.ఘటనలో బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితుడిని రక్షించేందుకు, దర్యాప్తును ప్రభావితం చేసేందుకు లేదా బాధిత కుటుంబంపై ఒత్తిడి తీసుకురావడానికి ఎవరైనా ప్రయత్నించి ఉంటే, వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.నేరం చేసినవాడితో పాటు నేరస్థుడిని కాపాడే ప్రయత్నం చేసినవాడు కూడా చట్టం ముందు జవాబు చెప్పాల్సిందేననే సందేశం సమాజానికి వెళ్లాలని ఆయన అన్నారు. బాధిత కుటుంబానికి తన పూర్తి సంఘీభావం ప్రకటిస్తూ, బాధితురాలికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

కామదేను కళాశాల విద్యార్థి ఘనత

రాష్ట్ర స్థాయి ర్యాంకుతో మెరిసిన యశ్వంత్.



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 11:ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో నిజామబాద్ రూరల్ పరిధిలోని సిరికొండ మండలం మైలారం గ్రామానికి చెందిన డి. యశ్వంత్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. కామదేను జూనియర్ కళాశాలలో ఎంపీసీ (ఫ్రీజ) మొదటి సంవత్సరం చదువుతున్న యశ్వంత్.. వార్షిక పరీక్షల్లో 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. యశ్వంత్ సాధించిన ఈ అసాధారణ ఘనతపై కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, పట్టుదల, అధ్యాపకుల సరైన మార్గదర్శకత్వం వల్లే యశ్వంత్ ఈ విజయాన్ని అందుకున్నాడని వారు కొనియాడారు. ?మండలానికి, గ్రామానికి మంచి గుర్తింపు తెచ్చిన యశ్వంత్‌ను మైలారం గ్రామ ప్రజలు, విద్యార్థి తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో యశ్వంత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

నిరుపేద బహుజన బిడ్డను ప్రభుత్వమే ఆదుకోవాలి

– కత్తి నెహ్రూ గౌడ్. బహుజన కులాల సమన్వయకర్త

ఖమ్మం, నేటి శుభోదయ ::: బహుజన బిడ్డ ముక్కుపచ్చలారని 12 సంవత్సరాల ఆడబిడ్డపై



అఘాయిత్యానికి పాల్పడి నేరం తన మీద పడకుండా ఉండేందుకు ఆ అమ్మాయిని బిల్డింగ్ మీద నుంచి కిందికి పడేసిన ఆ క్రూరమైన మృగాన్ని శిక్షించాలని బహుజన కులాల సమన్వయ కర్త కత్తి నెహ్రూ గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆ చిన్నారి బాల్యాన్ని కోల్పోయి జీవితమే హృదయ విదారకంగా గడిపే ఆ భవిష్యత్తు ఊహించుకుంటూనే చాలా బాధగా ఉంది అని ఆయన తెలిపారు. ఆ అమ్మాయి భవిష్యత్తుకి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని. వైద్యానికి అమ్మాయి భవిష్యత్తు కోసం బహుజన నిరుపేద బిడ్డని ఆదుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఇలాంటివి చేయాలంటే సమాజంలో ఒక భయం కలగాలని ,లేనియెడల ఆడపిల్లలు స్వేచ్ఛగా జీవించలేరని ఆ భద్రత భరోసా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని కత్తి నెహ్రూ గౌడ్ అన్నారు.రాజకీయాలకు అతీతంగా యువకులు ,మేధావులు, సమాజ శ్రేయస్సు కోరే సోషల్ యాక్టివిస్టులు .ఆదర్శ మహిళా ప్రతినిధులు బహుజన సంఘాలు బాధ్యులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా నగరం యొక్క విశిష్టతను కాపాడాల్సిన బాధ్యత కూడా మనందరిపై ఉందని వారన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం
జిల్లా కమిటీ సభ్యులుగా వినోద.... వెంకటేశ్వర్లు





తిరుమలయపాలెం జూన్ 11 నేటి శుభోదయ:వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గా వెదుళ్ల చెరువు సర్పంచ్ అరెంపల వినోద నెర్సుల వెంకటేష్ ఎన్నిక ముదిగొండ మండలం లో వెంకటాపురం గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా మహాసభల జరిగాయి ఈ మహాసభలకు 1000 మంది ప్రతినిధులు హాజరవడం జరిగింది ఈ యొక్క ప్రతినిధుల మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ సభ్యులుగా వేదుళ్ళ చెరువు సర్పంచ్ అరెంపల వినోద నెర్సుల వెంకటేశ్వర్లు ఎన్నిక గాటం జరిగింది వీరు ఎన్నిక కావడం పట్ల మండల వ్యవసాయ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

మారుమూల పల్లెలకూ ఆర్టీసీ సేవలను విస్తరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 11 నేటి శుభోదయ :విద్యార్థులకు,ప్రజలకు,రైతులకు రవాణా వసతి మెరుగుపర్చేందుకు వీలుగా మారుమూల ప్రాంతాలకు సైతం ఆర్టీసీ సేవలను విస్తరించాలని,ప్రజలు రాకపోకలు సాగించే రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను ఆదేశించారు.ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండడం లేదని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడం,ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం ప్రజల నుండి విజ్ఞప్తులు రావడాన్ని దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఐ.డీ.ఓ.సీలో ఆర్టీసీ అధికారులు,మండల పరిషత్ అధికారుల(ఎం.పీ.ఓ)తో ఉమ్మడి సమావేశం నిర్వహించారు.ఆయా మండలాల పరిధిలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అవసరమైన మారుమూల గ్రామాలు,తండాల వివరాలను ఎం.పీ.ఓల ద్వారా సేకరించి,ఆ జాబితాను ఆర్టీసీ అధికారులకు అందజేయించారు.ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఆయా ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కలెక్టర్ సూచించారు.ప్రజల రాకపోకలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడపడం వల్ల అటు ప్రజలకు రవాణా సౌలభ్యం ఏర్పడడంతో పాటు ఆర్టీసీ సంస్థకు కూడా తగిన ఆదాయం సమకూరుతుందని అన్నారు.ప్రస్తుతం పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని,ఖరీఫ్ సీజన్ పంటలు విత్తుకునేందుకు రైతులు ఎరువులు,విత్తనాలు,క్రిమి సంహారక మందుల కోసం రాకపోకలు సాగిస్తారని,ప్రజలు తమ దైనందిన అవసరాల కోసం రవాణా వసతిపై ఆధారపడతారని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా నివాస ప్రాంతాలు,మారుమూల గ్రామాలకు కొత్తగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిపించాలని,అవసరమైన చోట ప్రయాణికులు,ప్రజల రద్దీని బట్టి బస్సు ట్రిప్పుల సంఖ్యను పెంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్టీసీ అధికారులకు సూచించారు.ఎం.పీ.ఓలు ప్రతిపాదించిన జాబితాను పరిశీలించి,అవసరం ఉన్న అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.కొత్తగా ఏర్పడిన నివాస ప్రాంతాల ప్రజలకు కూడా రవాణా వసతి ఉండాలన్నారు.ప్రతిపాదిత రూట్లలో వచ్చే సోమవారం నుండి ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని,పక్షం రోజుల తరువాత తాను మరోమారు సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,ఆర్టీసీ ఆర్.ఎం మూర్తి,డిప్యూటి ఆర్.ఎం మధుసూదన్,డిపో-1 మేనేజర్ ఆనంద్,అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకరన్న కృషితోనే డంపింగ్ యార్డ్ పీడ విరగడయింది

ఈ ప్రాంత ప్రజలుగా ఆయనకు రుణపడి ఉంటాం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 11:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషివల్లే డంపింగ్ యార్డ్ పీడ విరగడైందని కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు.డంపింగ్ యార్డ్ సిద్దాపూర్ కు వస్తుందని తమకు పత్రికల ద్వారానే తెలిసిందని శేఖర్ రెడ్డి చెప్పారు.అప్పటి నుంచి తాము ఎమ్మెల్యే పై ఎంతో ఒత్తిడి తెచ్చామని అన్నారు. అయిన ఎమ్మెల్యే ఎంతో ఓపికగా మా సమస్యను పరిష్కరించాలని ఈ పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఆయనకు రుణపడి ఉంటారని చెప్పారు.ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ గెలవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని చెప్పారు.లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టుతో సహా డంపింగ్ యార్డ్ సమస్య కూడా శంకరన్న వల్లే పరిష్కరించబడిందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాటు వల్లే డంపింగ్ యార్డ్ సమస్య వచ్చి పడిందని డంపింగ్ యార్డ్ జేఏసీ అధ్యక్షుడు అంబటి ప్రభాకర్ అన్నారు.టీజీఐసీకి ఈ ప్రాంత రైతులు భూములు ఇచ్చినప్పుడు అందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం జనరల్ అని రాయడం వల్లే



కావాలనే ప్రతిపక్షాలు కాంగ్రెస్పై బురద చెల్లాయి

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

ప్రతిపక్షాలు కాంగ్రెస్పై డంపింగ్ యార్డ్ విషయంలో లేనిపోని నిందలు మోపారని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ విమర్శించారు. ప్రభుత్వంలో కాంగ్రెస్ ఉన్నందున కాంగ్రెస్పై ఏ ఆరోపణలు చేసిన నిజమవుతాయని వారు నమ్మారన్నారు.కానీ ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ పరిష్కరించిందని చెప్పారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు అనవసర నిందలను కాంగ్రెస్ పార్టీపై వేయొద్దని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమార స్వామి గౌడ్, సర్పంచులు గోవింద్ నాయక్, మంకాల శ్రీశైలం,మాజీ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య,ఆకుల జ్ఞానేశ్వర్, సిద్దు గౌడ్, విశాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నగరాల అభివృద్ధి పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రులు

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంజన్లుగా ఉన్న ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ 6 మహానగరాల అభివృద్ధి కోసం రూ. 6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేటాయించాలని సూచించారు. ఈ నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కోసం ఒక్కో నగరానికి రూ. 1 లక్ష కోట్ల చొప్పున అందించాలని కోరారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరుతూ సమావేశంలో పలు ప్రతిపాదనలు చేశారు.రాష్ట్రపతి భవన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అభివృద్ధి, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించడంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కుల గణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను సమావేశంలో వివరించారు.తెలంగాణ సమగ్రాభివృద్ధికి రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో 2వ దశ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవనం, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు మద్దతు, హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు వంటి అంశాల్లో సహకారం అందించాలని కోరారు. దేశం ప్రగతి సాధించడానికి విద్య, వైద్యం బలమైన పునాదిగా నిలుస్తాయని ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా విప్లవం, నైపుణ్యాభివృద్ధి, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని సాధించాలన్నా, దేశంలోని ప్రతి విద్యార్థికి, పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఉద్ఘాటించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధి అని, ప్రజలను ఆర్థిక శక్తులుగా, దేశ నిర్మాతలుగా తీర్చిదిద్దడంలో విద్య, ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం 2024లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే



లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.55 కోట్ల మంది, 242 కులాలకు చెందిన ప్రజల వివరాలను సేకరించిన ఈ సర్వేలో ఆర్థిక స్థితిగతులు, భూమి కంటే విద్య.. సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తున్న ముఖ్యమైన అంశంగా వెల్లడైందన్నారు. అందుకే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య అందించడం ద్వారా మాత్రమే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని చెప్పారు. ఈ ప్రాధాన్యత నేపథ్యంలోనే విద్యా శాఖను స్వయంగా తానే నిర్వహిస్తున్న విషయాన్ని, విద్యా రంగంలో తీసుకురావలసిన సంస్కరణలను ప్రస్తావించారు. "గడచిన 75 ఏండ్లలో ఉచిత విద్య అందించేందుకు అందరూ ప్రయత్నించారు. కానీ నాణ్యమైన విద్యను అందించడం ఒక సవాలుగా మారింది. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టింది" అని పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, పాఠశాల బస్సులు, క్రీడా సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో చదివే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. తెలంగాణలో నిర్మించే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు కులాల మధ్య గోడలు కూల్చివేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజంలో సమానత్వం పెంపొందించేందుకు ప్రతి నియోజకవర్గంలో ఈ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకోవడం, కలిసి జీవించడం ద్వారా కుల వివక్ష తగ్గుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.దేశంలో ఏ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి అయినా, అధికారులైనా తెలంగాణలోని యంగ్ ఇండియా స్కూల్స్ సందర్శిస్తే సంతోషిస్తామని చెప్పారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో యువతకు కొత్త నైపుణ్యాలు అవసరం. తయారీ రంగం, సేవారంగాల్లో భారీ ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్వే, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.యువతకు ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు యూనివర్సిటీ నిర్వహణలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు భాగస్వామ్యం కుదుర్చుకున్నాం. టాటా సంస్థ రూ.2,100 కోట్ల పెట్టుబడి పెడుతుందని అన్నారు. 'తెలంగాణ రైజింగ్' విజన్‌లో భాగంగా 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉన్నత విద్య, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధికి తెలంగాణ కేంద్రంగా మారుతోందన్నారు.ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, ఐఎస్‌బీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉన్నాయని గుర్తుచేస్తూ, హైదరాబాద్‌కు ఐఐఎం కూడా రావాల్సిన అవసరం ఉందని దాని ఆవశ్యకతను వివరించారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తెలంగాణకు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఈ దిశగా యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పారు. దేశ ప్రజల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెడితే ప్రపంచంలోనే అత్యుత్తమ దేశంగా భారత్ అవతరిస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

అక్రిడేటెడ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

– మంత్రి పొంగులేటి హామీని అమలు చేస్తూ ఉత్తర్వులు


– జిల్లా విద్యాశాఖ అధికారులతో టీడబ్ల్యూజేఎఫ్ నేతల భేటీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ - 2843) ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించారు. అక్రిడేటెడ్ జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ పర్యవేక్షకులు ఏ, ఇన్ చార్జి డీఈవో శ్రీనివాస్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. అక్రిడేటెడ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఈనెల 8వ తేదీన ఇచ్చిన వినతిపత్రంపై పాఠశాల, ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గతంలో వివిధ జర్నలిస్టు యూనియన్ లు ఫీజు రాయితీపై వినతిపత్రాలు ఇచ్చి అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి యూనియన్ ల పేరుతో జారీ చేయించుకున్న సర్కులర్లను విద్యాశాఖ అధికారులు రద్దు చేశారు. ఏ యూనియన్ లతో సంబంధం లేకుండా అక్రిడేటెడ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ గురువారం తాజా ఉత్తర్వులు ఇచ్చారు. డీపీఆర్వో సంబంధిత సర్కులర్లను మీడియాకు గురువారం విడుదల చేశారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉత్తర్వులు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు హామీ ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారులను కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, కెమెరా మెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్, జిల్లా నాయకులు యాకేష్, షేక్ జానీపాష, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, చక్రవర్తి, దేవేందర్, షకీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు ,విత్తనాల దుకాణాల్లో తనిఖీలు

మండల వ్యవసాయ అధికారి నవ్య



మంథని, జూన్-11,నేటి శుభోదయ: మంథని మండల పరిధిలోని పలు ఎరువులు, విత్తన దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి నవ్య గురువారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్స్ ను, విత్తనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఆమె తెలిపారు. రైతులకు కావలసిన విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విత్తనాలను కానీ, ఎరువులను కానీ అధిక ధరలకు విక్రయించిన పాత ఎరువులను పెరిగిన ధరలకు విక్రయించిన, నాణ్యతలేని విత్తనాలను అమ్మిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లే అవుట్ ఓపెన్ స్పేస్‌లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

బడులు,అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి


ప్రమాదాలు జరుగకుండా పాడుబడిన బావులను పూడ్చివేయించాలి

ఎం.పీ.ఓలతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 11 నేటి శుభోదయ :లే అవుట్ ప్లాట్లకు సంబంధించిన ఓపెన్ స్పేస్‌లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.నిబంధనలను అతిక్రమిస్తూ ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం మండల పంచాయతీ అధికారుల (ఎం.పి.ఓలు)తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.లే అవుట్‌లలో ప్రజా అవసరాల కోసం 10 శాతం మేరకు కేటాయించబడిన ఓపెన్ స్పేస్‌లు,పార్కులు,ఇతర సామూహిక వినియోగ స్థలాలను పరిరక్షించడం అధికారులు,స్థానిక సంస్థల బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు.నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా వాటిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎం.పీ.ఓలను ఆదేశించారు.పలుచోట్ల ఓపెన్ స్పేస్ లలో నిర్మాణాలు జరుగుతున్నాయని తనకు ఫిర్యాదులు వస్తున్నాయని,సంబంధిత ఎం.పీ.ఓలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నిబంధనలు అతిక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టే వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని,అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని సూచించారు.ఈ విషయంలో నిర్లక్ష్యం వహించినా,అవకతవకలకు ఆస్కారం కల్పించినా సంబంధిత మండల పంచాయతీ అధికారులు,పంచాయతీ కార్యదర్శులపై వేటు తప్పదని కలెక్టర్ హెచ్చరించారు.ప్రతి మండలంలో లే అవుట్ ఓపెన్ స్పేస్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని,ఎక్కడైనా ఆక్రమణలు లేదా అనధికార నిర్మాణాలు గుర్తిస్తే వెంటనే నోటీసులు జారీ చేసి,నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.కాగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పాములు,తేళ్ళు,ఇతర విష కీటకాల బారిన పడి విద్యార్థులు ప్రమాదాలకు లోను కాకుండా బడులు,అంగన్వాడి సెంటర్ల పరిసరాలలో పిచ్చి మొక్కలు,ముళ్ళ పొదలు వంటివి ఉన్నట్లయితే వెంటనే వాటిని శుభ్రం చేయించాలని అన్నారు.సర్పంచ్ లు,ఇతర స్థానిక ప్రజాప్రతినిధులను,ప్రజలను భాగస్వాములు చేస్తూ అవసరమైతే శ్రమదానం చేపట్టాలని సూచించారు.అదేవిధంగా ఎక్కడైనా నిరుపయోగంగా పాడుబడిన బావులు ఉంటే,తక్షణమే వాటిని పూడ్చివేయించాలని,ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.అపరిశుభ్ర పరిసరాల వల్ల ఎక్కడైనా విద్యార్థులు ఎవరైనా ప్రమాదానికి గురైతే సంబంధిత ఎం.పీ.ఓలు,పంచాయతీ కార్యదర్శులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

బస్తీ ధవాఖాన ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 11 నేటి శుభోదయ :సీతారాం నగర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగారంలో గల బస్తి దావకానను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీ దవాఖానల్లో ప్రస్తుత సీజన్ లో ఎదురయ్యే ప్రజారోగ్య సమస్యలైన వడదెబ్బ మొదలగు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,సరిపడా మందులను ఉంచుకోవాలని ముఖ్యంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను వడదెబ్బకు గురయ్యే ఆస్కారం ఉన్నటువంటి చిన్నపిల్లలు,గర్భిణీ స్త్రీలు వయోవృద్ధులు ఇతర దీర్ఘకాల వ్యాధుల వారిని,ప్రత్యేక శ్రద్ధతో వడిదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు రిజిస్టర్ను,ఓపి రిజిస్టర్,మందుల స్టాకు రిజిస్టర్ వివిధ రకాల రిజిస్టర్ లను రిపోర్టులను తనిఖీ చేశారు.ఉద్యోగులందరూ సమయపాలన పాటించి సమయానికి హాజరుకావాలని,నియమ నిబంధనలు ఉల్లంఘించి విధులకు గ

కేంద్రం ఎరువులు ఇవ్వడానికి సిద్ధం..

రాష్ట్ర ప్రభుత్వ యాప్‌తోనే రైతుల అవస్థలు

- దినేష్ పటేల్ కులాచారి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 11 నేటి శుభోదయ :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ ఎరువుల బుకింగ్ యాప్ వల్ల రైతులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి గురువారం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఈ యూరియా బుకింగ్ యాప్ కేవలం ఈ రాష్ట్రానికి మాత్రమే పరిమితమైనది.దీనితో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు.రాష్ట్ర ప్రభుత్వం ఎంత అడిగితే అంత యూరియాను అందించడానికి,ఎరువుల కొరత లేకుండా చూడటానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉంది.కానీ పంపిణీ వ్యవస్థలోని లోపాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుత విధానంలో యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకునేందుకు 'మండలాన్ని' ప్రామాణికంగా తీసుకోవడం క్షేత్రస్థాయిలో పెద్ద సమస్యగా మారింది.పంపిణీ కేంద్రాలు గ్రామాలకు దూరంగా ఉంటున్నాయి.దీనివల్ల బుక్ చేసుకున్న బస్తాలను తమ గ్రామాలకు తీసుకువెళ్లడానికి రైతులు అదనపు రవాణా ఖర్చులు భరిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు.జిల్లాలో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.ఒక ఎకరానికి ఎన్ని బస్తాల యూరియాను కేటాయిస్తారనే అంశంపై ప్రభుత్వ స్థాయి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక స్పష్టత లేదు.ఇది రైతాంగంలో గందరగోళానికి దారితీస్తోంది.జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి యాప్‌లో ఉన్న సాంకేతిక ఇబ్బందులను గుర్తించి, 'మండలం' యూనిట్‌కు బదులుగా 'రెవెన్యూ విలేజ్ బేస్' చేసుకుని స్థానికంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎకరానికి యూరియా కేటాయింపులపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి,రైతుల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కంచెట్టి గంగాధర్,గద్దె భూమన్న,ప్రమోద్ కుమార్,నక్క రాజేశ్వర్,అనంత్ రెడ్డి,నూతల శ్రీనివాస్,తిరుపతి రెడ్డి,కర్క గంగారెడ్డి,విజయ్ కృష్ణ,బొబ్బిలి వేణు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థి.

అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 11,(నేటి శుభోదయ),రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థి.ఈ నెల 9, 10 తేదీలలో భద్రాచలంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ పోటీలలో చుంచుపల్లి మండలం, ధన్‌బాద్ గ్రామపంచాయతీ పరిధిలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్, రుద్రంపూర్ కు చెందిన సీనియర్ విద్యార్థి ఎ. జనతన్ విశిష్ట ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు.ఈ నెల 13, 14 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి విద్యార్థిని అభినందిస్తూ, రాబోయే రోజుల్లో జాతీయ స్థాయి పోటీలలో కూడా రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థికి శిక్షణ అందించిన కోచ్‌లు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సోనోవిజన్ లో భారీ చోరీ

- రూ 60 లక్షల విలువ చేసే ఐఫోన్ల మాయం

- రంగాల్లోకి క్లూస్ టీం, ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయం ::: నగరంలోని వైరా రోడ్డు జెడ్పీ సెంటర్ సమీపంలో సోనోవిజన్ షోరూంలో గురువారం తెల్లవారుజామున భారీ చోరీ జరిగింది. కారులో వచ్చిన అగంతకులు షోరూం సెంటర్ తాళాలు తమ వెంట తెచ్చిన నకిలీ తాళాలతో తెరిచి లోనికి ప్రవేశించారు. ఎవరు గుర్తుపట్టకుండా ఉండేందుకు అందరూ యూనిఫాంలా తెల్ల పాయింటు, తెల్ల చొక్కా, తెల్ల టోపీ, నల్ల కళ్లద్దాలు, మాస్కులు, ఫింగర్ ప్రింట్స్ దొరక్కుండా చేతికి గ్లౌజులు ధరించి లోనికి ప్రవేశించారు. సెక్టరు తెరవగానే ఎమర్జెన్సీ అలారం మోగడంతో క్షణం ఆలస్యం చేయకుండా వెంట తెచ్చిన చేతి సంచుల్లో అలుమరాలలో ఉన్న ఐ ఫోన్ లు, చార్జర్లు, అడాప్టర్లను మూటలుగా కట్టారు. విజయవాడలో ఉన్న సోనోవిజన్ బ్రాంచ్ వాళ్ళు అలారం మోతను గమనించి ఖమ్మం బ్రాంచ్ నిర్వాహకులకు సమాచారం ఇచ్చారు. స్థానికంగా ఉన్న సిబ్బంది ద్విచక్ర వాహనంపై షోరూం కి చేరుకోగా అప్పటికే అగాంతకులు బయటికి వచ్చి కారు ఎక్కారు. వారిని అడ్డుకునేందుకు సదరు షాప్ సిబ్బంది తమ ద్విచక్ర వాహనాన్ని కారుకి అడ్డుగా నిలపగా చోరులు కారును రివర్స్ చేసుకొని ముందుకు తీసుకుని వెళ్లారు. విషయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టౌన్ ఏసిపి రమణమూర్తి, వన్ టౌన్ సిఐ, క్లూస్ టీం సిబ్బంది షోరూమ్ కు చేరుకొని చోరీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చోరీ జరిగిన తీరును పరిశీలించి సిసి ఫుటేజీలను సేకరించారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించి షో రూమ్ యజమానుల ఫిర్యాదు మేరకు కేసు వేగవంతం చేశారు. ఈ చోరీలో సుమారు 60 లక్షల 70 వేల రూపాయల విలువైన సెల్ ఫోన్లు ఇతర పరికరాలు చోరీకి గురైనట్టు నిర్వాహకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. భారీ చోరీ నేపథ్యంలో సిపి సునీల్ దత్ జిల్లా వ్యాప్తంగా నాకాబ్బంది నిర్వహించారు జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ల వద్ద వాన తనిఖీలకు ఆదేశాలు జారీ చేశారు. అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పని అయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఆ దిశగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఏసిపి రావడంతో తెలిపారు.

నిమ్స్ హైదరాబాద్ లో బాలికను పరామర్శించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో లైంగికదాడి గురై తీవ్ర గాయాలతో హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతున్న మైనర్ బాలికను గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న బాలిక పరిస్థితిని చూసి తుమ్మల చలించిపోయారు.నిమ్స్ డైరెక్టర్ రాహుల్ తో తుమ్మల మాట్లాడారు. బాలికకు అందుతున్న వైద్య చికిత్సల వివరాలను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఎటువంటి పరిస్థితి ఎదురైనా ముందు తనకు తెలియజేయాలని తుమ్మల నిమ్స్ డైరెక్టర్ కు సూచించారు.బాలిక తల్లిదండ్రులతో తుమ్మల మాట్లాడి ధైర్యం చెప్పారు తాను అండగా ఉంటానని ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల సహాయం అందిస్తానని తెలిపారు.ఐసిడిఎస్ అధికారులతో మాట్లాడిన తుమ్మల బాలికతో పాటు బాలిక తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని తుమ్మల నిమ్స్ ఆధికారులకు తెలిపారు.

శభాష్ డాక్టర్ జి హరి కిషోర్

డాక్టర్ హరికోషోర్ సేవలకు గోవా మంత్రి సుభాష్ పాల్ చేతుల మీదుగా గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ పురస్కారం- పంచ విభాగాలలో సిద్ధహస్తుడు ఈ తెలంగాణ కుర్రాడు- డాక్టర్ జీ హరికిశోర్ కు గ్లోబల్ ఐకాన్ అవార్డ్ వరల్డ్ కీర్తి పురస్కారశీ పట్ల తెలుగు రాష్ట్రాల ప్రజల హర్షం



ఖమ్మం, నేటి శుభోదయ ::: న్యూమరాలజీ ఫామిస్ట్, ఫేస్ రీడింగ్, సంస్కృత భాషలో శివపురాణశీ పుస్తకాన్నీ రచించి ఆధ్యాత్మిక భక్తి భావజాలాన్ని స్పృశింప చేస్తున్న యువ రచయిత మన తెలంగాణ బిడ్డ డాక్టర్ జి హరి కిషోర్.రెండు దశాబ్దాలుగా న్యూమరాలజీ ఆస్ట్రాలజీ పేస్ రీడింగ్ పామిస్ట్ విభాగాలలో సుప్రసిద్ధుడు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో పలు పురస్కారాలు పొందిన తెలంగాణ బిడ్డ ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ జి హరి కిషోర్ సేవలు ఆధ్యాత్మికత అంశంలో సంస్కృత భాషలో శివపురాణం పుస్తకాన్ని రచించి కోట్లాది భక్తుల హృదయాలలో భక్తిభావాన్నీ స్ప్రుశింపజేసిన యువకిశోరం మన ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ జి. హరి కిషోరే అని చెప్పక తప్పదు.సంస్కృత భాషలో శివ పురాణం పుస్తకాన్ని రచించిన నేపథ్యాన్ని పురస్కరించుకొని గత ఏడాది సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిచే ప్రశంసలు పొందారు.ఖమ్మం ఖ్యాతిని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తున్న డాక్టర్ జి హరికిశోర్ కు సర్వత్ర అభినందనల వెల్లువ వెల్లువెత్తుతున్నాయి.గురువారం గోవా రాష్ట్రం లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సుభాష్ పాల్ చేతులమీదుగా గ్లోబల్ ఐకాన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మన తెలంగాణ బిడ్డ డాక్టర్ జి హరి కిషోర్ కు హర్షాతిరేకాలు వెలువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పాల్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత అన్ని భాషలపై పట్టు సాధించాలని అదేవిధంగా సంస్కృత భాషలో అతిపెద్ద వయసులో ఆధ్యాత్మిక విభాగంలో శివపురాణం పుస్తకాన్ని రచించడం ఒక అద్వితీయ ఘట్టమని ఆయన అన్నారు.న్యూమరాలజీ, ఫామిస్ట్, ఫేస్ రీడింగ్ విభాగాలలో తెలుగు రాష్ట్రాల కు చెందిన డాక్టర్ జి హరి కిషోర్ సిద్ధహస్తుడు కావడం ప్రపంచ దేశాలు సైతం హర్షించదగ్గ అంశమని ఆయన హరికిషోర్ సేవలను కొనియాడారు.గోవా రాష్ట్రంలో మన తెలంగాణ బిడ్డకు సాక్షాత్తు అక్కడి మంత్రి చేతుల మీదుగా గ్లోబల్ ఐకాన్ అవార్డు లెక్కడం పట్ల తెలుగు రాష్ట్రాల మేధావులు విద్యావేత్తలు పుర ప్రముఖులు రాజకీయ నేతలు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- అవార్డ్స్ వివరాలు

గత 35 ఏండ్లుగా 2లక్షల మందికిపైగా ఆస్ట్రాలజీ, న్యూమరాలజీ, ఫామిస్ట్, ఫేస్ రీడర్ విభాగాలలో ప్రసిద్ధిగాంచిన మన ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ జి హరికిషోర్ కు పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డు, కలకత్తా నగరంలో వరల్డ్ బుక్ ఆఫ్ స్టార్ రికార్డ్ , దేశ రాజధాని దిల్లీలో భారత్ ప్రతిభా సమ్మాన్ పురస్కారం లభించడం పట్ల ప్రశంసలు లభించాయి.డాక్టర్ హరికిషోర్ మన జిల్లా వాసి కావడం మల్టీ టాలెంట్ కలిగి ఉండి మన దేశాన్ని ప్రపంచ దేశాలకు ఈవిభాగాలను పరిచయం చేయడం సాధారణ విషయం కాదు . భారతదేశ భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ గా, సంస్కృత భాషలో శివపురాణం పుస్తక రచయితగా, జాతీయ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడుగా, భారత దేశ వ్యాప్తంగా తన సేవలు అందిస్తున్న హరికిశోర్ కు ఈ పురస్కారాలే మణిహారాలు. పిన్న వయసులో సంస్కృత భాషలో ఆధ్యాత్మికం ఆధ్యాత్మిక రంగానికి చెందిన శివపురాణం అనే పుస్తకాన్ని రచించడం సాధారణ విషయం కాదు. హరి కిషోర్ కు మంచి భవిష్యత్తు ఉందని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. ఆయన తన సేవలను మరింత విస్తరింప చేసి మన ఖమ్మం జిల్లాకు పేరు తీసుకువచ్చి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని మేధావులు విద్యావేత్తలు ఆకాంక్షిస్తున్నారు.

విద్యార్హతలు

వైరా ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో 10 వతరగతి, ఇంటర్, డిగ్రీ భావనారాయ స్వామి సంస్కృత కళాశాలలో పొన్నూరు గుంటూరు జిల్లా లో డిగ్రీ పూర్తి చేశారు. నేషనల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ తిరుపతిలో 2011లో పిహెచ్డి పట్టాని పొంది, పురాణేతిహాస విభాగంలో మొట్టమొదటి విద్యార్థిగా, డాక్టర్ జి హరికిషోర్ అప్పటి వైస్ చాన్సలర్ ఒరిస్సా గవర్నర్జె.జె.బి పట్నాయక్ . చాన్సలర్ హరేకృష్ణ శతపతి చేతుల మీదుగా అందుకున్నారు. ఎం.ఏ సంస్కృతశీ పురాణేతిహాస, పి హెచ్ డి పురాణేతి హాస విభాగంలో శివ పురాణశీ విభాగంలో కూడ పీహెచ్ డీ పట్టాను అందుకున్నారు. అనేక ప్రైవేటు కళాశాలలో, ఎన్మూర్ తెలంగాణ ప్రభుత్వ కళాశాలలో సంస్కృత భాషా అధ్యాపకులుగా పనిచేసిన మన డాక్టర్ జి. హరికిషోర్ తనకు విద్యనేర్పిన కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ గురువులు, ప్రస్తుత వైస్ చాన్సలర్ కృష్ణమూర్తికు పి హెచ్ డి గైడ్, ప్రొఫెసర్ లలిత రాణికు, పురాణేతిహాసాల విభాగ హెడ్ ఆఫ్ ది డిపార్మెంట్ ప్రొఫెసర్.పరామిత పండాకు, ప్రొఫెసర్ రురూర్ కుమార్ మహా పాత్రకు, ప్రిన్సిపాల్ వేదాల వెంకట సీతారామచార్యులుకు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కి డాక్టర్ జి హరి కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు.



నాటు సారాయి తరలిస్తున్న వ్యక్తిపై ఎక్సైజ్ శాఖ కేసు నమోదు

నంద్యాల జూన్ 10:నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారిమఠం సమీపంలో ఎక్సైజ్ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సమయంలో నందికొట్కూరు వైపు నుంచి జూపిటర్ మోటార్ సైకిల్‌పై నాటు సారాయిని తరలిస్తున్న షికారి కృష్ణ అధికారులను గమనించి వాహనం, నాటు సారాయిని అక్కడే వదిలి పరారయ్యాడు. అధికారులు సుమారు 12 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న టీవీఎస్ జూపిటర్ వాహనం రిజిస్ట్రేషన్ నంబర్-ఆర్ా 40 ఇ వై 8383గా గుర్తించారు.పరారైన వ్యక్తిని షికారి కృష్ణ (తండ్రి: షికారి హీరాని), షికారిపేట, నందికొట్కూరు నివాసిగా అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ దాడుల్లో ఎస్సైలు భాష్యం, శ్రీనివాసులు, జఫరుల్లా, హెడ్ కానిస్టేబుల్ ఎం.కె. శేఖర్ నాయక్, మహిళా సిబ్బంది కృపావరకుమారి, కానిస్టేబుళ్లు ఎం. శివన్న, కె. సుధీర్ కుమార్, కె. శ్వేతారాణి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు పోస్టర్ విడుదల

కర్నూలు, జూన్ 11:జనవిజ్ఞాన వేదిక కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథంతో కూడిన విద్య అందించాలని అన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన, శాస్త్రీయ ఆలోచనల ప్రచారం లక్ష్యంగా జనవిజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా సమాజంలో విశేష సేవలు అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు బి.డి. సుధీర్ రాజు, నగర అధ్యక్షుడు అజయ్, నగర కార్యదర్శి రాజేష్, జిల్లా కార్యదర్శి విజయకుమార్, ఉపాధ్యాయులు మేఘశ్యాం, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.జనవిజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతం

కర్నూలు, జూన్ 11 :ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతమై రైతులకు అధిక దిగుబడి లభిస్తుందని, వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడితో అధిక నాణ్యత కలిగిన దిగుబడులు సాధించడానికి సేంద్రియ వ్యవసాయం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రానికి చెందిన రైతులు శేఖర్, రామకృష్ణ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న పొలాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడటం వల్ల రైతుల ఖర్చులు పెరుగుతున్నాయని, దీనికి ప్రత్యామ్నాయంగా పశుసంపద ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలన్నారు. ప్రకృతిలోని సమతుల్యతను కాపాడడంలో పశువుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం రైతులు యూరియా వంటి రసాయన ఎరువుల కోసం ప్రతి సీజన్‌లో భారీగా ఖర్చు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కూరగాయల సాగులో అధిక మొత్తంలో యూరియాను వినియోగిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు తమ వద్ద రెండు మేకలు, కొన్ని గొర్రెలు లేదా ఒక ఆవును పెంచుకున్నా, వాటి ద్వారా లభించే పేడ సహజ ఎరువుగా ఉపయోగపడుతుందని కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు.. . ద్రవ జీవామృతం, ఘన జీవామృతం వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించలేకపోయినా, కనీసం పశుసంపదను పెంచి వాటి పేడను వినియోగించాలని కలెక్టర్ రైతులకు సూచించారు(ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు శేఖర్ తన పొలాన్ని సందర్శించిన కలెక్టర్ గారికి ప్రకృతి వ్యవసాయం ద్వారా సాధిస్తున్న ఫలితాలను వివరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా గోరుచిక్కుడు ప్రధాన పంటతో పాటు పుంటికూర (గోంగూర), మెంతికూర, కొత్తిమీర, బెండకాయ తదితర అంతర పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం రూ.4 వేల పెట్టుబడితో సాగు ప్రారంభించగా, మెంతికూర మరియు కొత్తిమీర విక్రయాల ద్వారానే ఆ పెట్టుబడి తిరిగి వచ్చిందని, మిగతా పంటల ద్వారా అదనపు ఆదాయం లభిస్తోందని చెప్పారు. గోరుచిక్కుడు పంట 60 రోజుల్లోనే మొదటి కోతకు వచ్చి, వరుసగా ఏడు నుంచి ఎనిమిది కోతల ద్వారా ఖర్చులు మినహాయించి రూ.80 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని కలెక్టర్ కు వివరించారు. అదే విధంగా ఘన జీవామృతం, సేంద్రియ ఎరువులు, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన వివిధ జీవ పదార్థాలను స్వయంగా తయారు చేసుకుని వినియోగిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకుని కనీసం మరో 20 మంది రైతులను ఈ విధానంలోకి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. యూరియా, డీఏపీ వంటి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పశుసంపద ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా భూసారాన్ని కాపాడటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రైతు రామకృష్ణ సాగు చేస్తున్న పొలాన్ని పరిశీలిస్తూ, అక్కడ అమలు చేస్తున్న డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను కలెక్టర్ పరిశీలించారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు చేసిన పెట్టుబడి, నీటి వినియోగ సామర్థ్యం, ప్రకృతి వ్యవసాయం ద్వారా లభిస్తున్న ప్రయోజనాలపై రైతును అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల అనుభవాలను సేకరించి వాటిని ఇతర రైతులకు చేరవేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతుల విజయగాథలను గ్రామ స్థాయిలో ప్రచారం చేసి ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు.. రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఎరువులు సరఫరా చేయాలన్నారు. ఆపిమ్స్ యాప్ ద్వారా రైతుల వివరాలను ఏ విధంగా నమోదు చేసి యూరియా సరఫరా చేస్తున్నారనే ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నిన్న, మొన్న ఎన్ని బ్యాగ్ ల యూరియా సరఫరా చేశారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యాప్ లో ఈరోజు టెక్నికల్ సమస్య ఉన్నందున రైతుల వివరాలు నమోదు అవ్వడం లేదని డీలర్లు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, యాప్ టెక్నికల్ ఇష్యూ గురించి ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందని సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, గూడూరు తహశీల్దార్ వెంకటేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి

స్వర్ణ వార్డు కార్యాలయాల ఆకస్మిక తనిఖీ

-- రికార్డుల నిర్వహణ, ప్రజా సేవలపై సమీక్ష.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, జూన్ 11:ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని స్వర్ణ వార్డు కార్యాల సిబ్బందికి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలోని 4వ మరియు 6వ స్వర్ణ వార్డు కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ అందిస్తున్న సేవలు, నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... నవచేతన యాప్ ద్వారా నిర్వహిస్తున్న ఏ ఇ -ఆధారిత ఈసీడీ స్క్రీనింగ్ కార్యక్రమం అమలు 0--6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులలో ఆరోగ్య మరియు అభివృద్ధి లోపాల గుర్తింపు, అండర్ వెయిట్ పిల్లల వివరాలు, గర్భిణీల నమోదు, రక్తపోటు మరియు మధుమేహ పరీక్షలు, యోగాంధ్ర నమోదు ప్రక్రియ, గృహ నిర్మాణాల పురోగతి, ఈ-కేవైసీ నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందిని ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు అత్యంత చేరువలో ఉండే స్వర్ణ వార్డు కార్యాలయాలు ప్రభుత్వ సేవల అందజేతలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా వెంటనే స్పందించి సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అలాగే కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను నక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలో భాగంగా మహిళా పోలీసు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" అవగాహన కార్యక్రమాల ద్వారా ఎంతమందికి అవగాహన కల్పించారో, వార్డు పరిధిలో ఉన్న టీనేజ్ బాలికల సంఖ్య ఎంత, వారికి సంబంధించిన రికార్డులు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నిస్తూ అసంతృప్తి వ్యక్తం చేశారు. టీనేజ్ బాలికలకు సంబంధించిన సమగ్ర రికార్డులను తప్పనిసరిగా నిర్వహించి, వారి విద్య, ఆరోగ్యం, భద్రత అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.బాల్య వివాహాల నివారణలో ఈ రికార్డులు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్న కలెక్టర్, గ్రామ మరియు వార్డు స్థాయిలో ఉన్న సిబ్బంది ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాలికల సంక్షేమం, భద్రత మరియు వారి భవిష్యత్తు అభివృద్ధి కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు.అదేవిధంగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులకు ఏ ఇ -ఆధారిత ఈసీడీ స్క్రీనింగ్, చిన్నారుల ఆరోగ్య మరియు అభివృద్ధి లోపాల గుర్తింపు, బాల్య వివాహాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారి భాస్కర్ నాయుడును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయిలో పనిచేసే సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే చిన్నారులు, బాలికల సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ప్రత్యేక అధికారి భాస్కర్

డెంగ్యూ, మలేరియాలకు దివ్యౌషధం ఈ ఆకు..





లైఫ్ : శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించడానికి లేదా రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాదు అనేక వ్యాధులను నయం చేయడంలో కీలక పాత్రపోషిస్తుంది. ఇంతకీ ఏమిటి ఆ ఆకు అంటే..? తిప్పతీగ ఆకు.. అవును.. తిప్పతీగ ఆకు తీసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. అవేంటంటే..? తిప్పతీగ ఆకు.. దీనిని ఇంగ్లిష్ లో గిలోయ్ అంటారు. ఇది శరీరం రోగనిరోధక శక్తిని పెంచడంలో చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. ముఖ్యంగా ఈ ఆకు డెంగ్యూ, మలేరియా, స్పైన్ ఫ్లూ మొదలైన వాటికి చాలాబాగా పనిచేస్తుంది. పచ్చి ఆకు తోపాటు, క్యాప్సూల్స్, జ్యూస్, పౌడర్ అన్నీ నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలోనూ, మధుమేహం లేదా ఆర్థరైటిస్ నుంచి బయటపడటానికి ఎంతో బాగా పనిచేస్తుందని పలు పరిశోధనలు వెల్లడించాయి.

మధుమేహం..

మధుమేహం విషయంలో కూడా తిప్పతీగ ఆకులు, కాండం లేదా వేరుతో కషాయాలను తయారు చేసుకుని తాగడం ద్వారా, రక్తంలో చక్కెర స్థాయిని అద్భుతమైన రీతిలో నియంత్రిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా, అసాధారణమైన ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

ఆర్థరైటిస్ నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి..

ఆర్థరైటిస్‌లో తిప్పతీగ ఒక వరంలా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో దీనిని చేర్చుకోవడం ద్వారా కీళ్ల నొప్పుల సమస్యను కూడా తగ్గించుకోవచ్చు. ఇందుకోసం ఎండబెట్టి పొడి చేసి రాత్రి వేడి పాలతో తాగి నిద్రిస్తే.. ఇది మీ నిద్రను మెరుగుపరచడమే కాకుండా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది..


రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో తిప్పతీగకు పోటీ లేదు. దీనిని తీసుకోవడం ద్వారా గ్యాస్, అసిడిటీ , మలబద్ధకం వంటి సమస్యలు రాకుండాచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తిప్పతీగ ఆకుల రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తికి అపారమైన ప్రయోజనాలు లభిస్తాయి.

ఒత్తిడికి..

తిప్పతీగ తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిపోతాయి. అంతేకాదు ఇది ఒత్తిడిని తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. టాక్సిన్స్ తొలగిపోయిన తర్వాత, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగితుంది. ఇలాంటి కచ్చితమైన ఆరోగ్య సమాచారాన్ని అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు అందించే మరిన్ని విషయాలను మీరు తెలుసుకోవాలంటే సాక్షి లైఫ్ ను ఫాలో అవ్వండి..

health

డ్రాగన్ పండులో ఉండే మ్యాజిక్ తెలిస్తే నమ్మలేనిఆరోగ్య ప్రయోజనాలు



డ్రాగన్ పండు చూడటానికి పింకు రంగులో కనిపిస్తుంది. ప్రస్తుతం మన దేశంలో కూడా విపరీతంగా వినియోగిస్తున్నారు. ప్రధానంగా యూఎస్, కరేబియన్, ఆస్ట్రేలియా, వియత్నం, థాయిలాండ్, మలేషియా దేశంలో ఇది పండుతుంది. డ్రాగన్ ఫ్రూట్ మన డైట్ లో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. అంతేకాదు ఇమ్యూనిటీ కూడా బూస్ట్ ఇస్తుంది. రెగ్యులర్గా మన డైట్ డ్రాగన్ చేర్చుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తింటే ఇమ్యూనిటీ లెవెల్స్ కూడా పెరుగుతాయి. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఇది చర్మ ఆరోగ్యానికి సహాయం ఉత్పత్తికి తోడ్పడుతుంది. డ్రాగన్ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, బెటాలైన్, ఫెనోలిక్ కాంపౌండ్, విటమిన్ సి డ్రాగన్ ఫ్రూట్ ఫ్రీ ర్యాడికల్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్ నివారించి సెల్ డ్యామేజ్ కాకుండా ఇది సహాయపడుతుంది. ప్రాణాంతక గుండె, కాన్సర్ సమస్యలు రాకుండా ఇది కాపాడుతుంది. డ్రాగన్ పండులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది మంచి ఆరోగ్య కరమైన పేగు బ్యాక్టిరియా సహాయపడుతుంది. కొన్ని నివేదికల ప్రకారం డ్రాగన్ పండు తీసుకోవడం వల్ల కడుపు సమస్యలు తగ్గిపోతాయి. డ్రాగన్ పండు ఇమ్యూనిటీ పోస్టు ఇస్తుంది. తద్వారా సీజనల్ జబ్బులు రాకుండా ఉంటాయి. హానికర బ్యాక్టిరియా పెరగకుండా ఫంగల్ పెరుగుదలకు నివారిణిగా ఇది పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేయడం వల్ల సీజనల్ జబ్బులు బారిన పడకుండా ఉంటారు. అంతేకాదు డ్రాగన్ పండులో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇందులోనే మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. మంట నొప్పుల సమస్య కూడా రాదు.

'విటమిన్ సి' రామ రక్ష

శక్తిమంతమైన సూక్ష్మపోషకాల్లో విటమిన్ సి ఒకటి. ఇది శరీరంలో రకరకాల పనుల్లో పాలు పంచుకుంటుంది. చర్మం, కండర బంధనాలు, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటానికి అత్యవసరమైన కొలాజెన్ ప్రొటీన్ తయారీ.. గాయాలు, గాయాలతో తలెత్తే మచ్చలు మానటం.. ఎముకలు, మృదులాస్థి, దంతాల బలోపేతం.. శాకాహారం నుంచి ఐరన్ శోషణ వంటివన్నీ దీని చలవే. ఇంతటి మహా పోషకం కాబట్టే ఆరోగ్య సంరక్షణలో దీనికి అంత ప్రాధాన్యం. దీనిపై అపోహలకూ కొదవలేదు. మాత్రల రూపంలో పెద్దమొత్తంలో తీసుకోవాలని భావించేవారు ఎందరో. ఇందులో నిజమెంత? మన శరీరం విటమిన్ సి తయారు చేసుకోలేదు. ఆహారం ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. రోజుకు ఎంత అవసరమనేది వయసు, లింగ భేదం, జీవిత దశలను బట్టి ఆధారపడి ఉంటుంది. వ్యక్తుల ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలి వంటి వాటిని బట్టి కొందరికి ఎక్కువ, తక్కువ అవసరమవ్వచ్చు. పెద్దవారిలో (19 ఏళ్లు పైబడిన) మగవారికి 90 ఎంజీ, ఆడవారికి 75 ఎంజీ, గర్భిణులకు 85 ఎంజీ, పాలిచ్చే తల్లులకు 120 ఎంజీ అవసరం. (ధూమపానం చేసేవారైతే మామూలు వాళ్ల కన్నా 35 ఎంజీ అదనంగా తీసుకోవాలి)

ఇలా మేలు చేస్తుంది

సహజ రక్షణ వ్యవస్థలను మెరుగు పరచటం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావటానికి.. అది సక్రమంగా, సమర్థంగా పనిచేయటంలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. నాడీ కణాల మధ్య సమాచార ప్రసారానికి తోడ్పడే సమాచార వాహకాల తయారీకీ సాయం చేస్తుంది. కొందరికి వయసు మీద పడుతున్నకొద్దీ కంట్లోని మాక్యులా క్షీణిస్తుంటుంది (ఏఎండీ). ఆహార రూపంలో విటమిన్ సి తీసుంటే ఇది ముదిరే వేగం తగ్గుతున్నట్టు తేలింది. పెద్దమొత్తంలో విటమిన్ సితో శుక్లాల ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది గానీ మాత్రలతో మిశ్రమ ఫలితాలే కనిపించాయి. విటమిన్ సి అత్యంత శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్ కూడా. విచ్చలవిడిగా సంచరిస్తూ కణాలు, కణజాలాలను దెబ్బతీసే విశృంఖల కణాలనూ నిలువరిస్తుంది. ఇలా క్యాన్సర్ల ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది. అలాగని మాత్రలు వేసుకుంటే చాలనుకుంటున్నారేమో. ఒక్క విటమిన్ సి మాత్రలతో అంత ఉపయోగమేమీ ఉండదు.

అతిగా తీసుకోవద్దు

సాధారణంగా విటమిన్ సి సురక్షితమైందే. కానీ అతిగా.. అంటే రోజుకు 2,000 ఎంజీ కన్నా ఎక్కువగా తీసుకుంటే శరీరం శోషించుకోలేదు. ఫలితంగా విరేచనాలు, వికారం, కడుపు నొప్పి వంటి దుష్ప్రభావాలు తలెత్తొచ్చు. అరుదుగా.. ముఖ్యంగా కిడ్నీ జబ్బులతో బాధపడేవారికి కిడ్నీ రాళ్లు ఏర్పడొచ్చు. గర్భిణులు మరీ ఎక్కువగా తీసుకుంటే పుట్టిన తర్వాత పిల్లల్లో విటమిన్ సి మోతాదుల మీద ప్రభావం చూపొచ్చు.

అపోహలు వద్దు

విటమిన్ సి జలుబును నివారిస్తుందని, ఒకవేళ జలుబైనా త్వరగా తగ్గేలా చేస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ ఇదేమంత నిజం కాదని



పరిశోధనలు సూచిస్తున్నాయి. తరచూ విటమిన్ సి తీసుకోవటం వల్ల జలుబు వచ్చే అవకాశాలు తగ్గుతున్న దాఖలాలు కనిపించలేదు. జలుబుతో బాధపడే రోజులను, తీవ్రతను కొంతవరకు తగ్గిస్తున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల జలుబు నివారణకు ప్రత్యేకించి విటమిన్ సి మాత్రలు వాడాల్సిన పనేమీ లేదు. ఆహారం ద్వారా తగినంత లభించేలా చూసుకుంటే చాలు. అధిక రక్తపోటు, గుండెజబ్బును విటమిన్ సి తగ్గిస్తుందనేది మరికొందరి నమ్మకం. విటమిన్ సి, గుండె ఆరోగ్యం మధ్య సంబంధం ఉంటున్నట్టు స్పష్టంగా బయటపడలేదు. దీన్ని పెద్దమొత్తంలో.. ముఖ్యంగా పండ్లు, కూరగాయల ద్వారా తీసుకుంటే గుండె జబ్బు, పక్షవాతం ముప్పు తగ్గుతున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ సిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలే దీనికి కారణం. అయితే గుండెజబ్బు తగ్గటం, నివారణలో విటమిన్ సి మాత్రలతో పెద్దగా ప్రయోజనాలు కనిపించటం లేదని ప్రయోగ పరీక్షలు చెబుతున్నాయి.

వీటిల్లో దండిగా

గోబీపువ్వు, బ్రోకలీ, పచ్చి మిరప, క్యాప్సికం, క్యాబేజీ, బంగాళాదుంప, చిలగడ దుంప, టమోటా, పాలకూర, నిమ్మకాయ, ఉసిరి వంటి వాటిల్లో విటమిన్ సి దండిగా ఉంటుంది. పండ్ల విషయానికి వస్తే బత్తాయి, నారింజ, జామ, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ, కివీ వంటి వాటిల్లో బాగా లభిస్తుంది. కూరగాయలను వండితే.. ముఖ్యంగా నీటిలో మరిగిస్తే విటమిన్ సి మోతాదులు తగ్గుతాయి. అందువల్ల ఆవిరి మీద గానీ మైక్రోవేవ్ ఓవెన్‌లో గానీ ఉడికించటం మంచిది. మరీ ఎక్కువకాలం నిల్వ ఉంచినా, వెలుతురు సోకినా విటమిన్ సి క్షీణించే అవకాశముంది.

ఈ షాట్ తాగితే చాలు.. గుండె అర్టెరీ బ్లాక్ అయ్యే ఛాన్సే లేదు..!



అర్టెరీ బ్లాక్ అవ్వడం వల్ల గుండెపోటు సమస్యలు వచ్చి ప్రాణాలు పోతున్నాయి. ఈ మధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్యలు వస్తూనే ఉన్నాయి. ప్రధానంగా అర్టెరీ బ్లాక్ అనేది మనకు ముందుగా తెలియకుండా ఉంటుంది. ఒకేసారి హఠాత్తుగా సంభవించడంతో ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే గుండె ప్రమాదాలు రాకుండా ఉండటానికి మన డైట్ లో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది అర్టెరీ గోడలు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పసుపులో ఉండే కర్కుమీన్ నొప్పుల సమస్యలను తగ్గించి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే రెండిటిని కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి



కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది..

ఉసిరి పసుపు కలిపిన షాట్ తీసుకోవటం వల్ల మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోయి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. తద్వారా అర్టెరీ బ్లాక్ కాకుండా ఉంటుంది. ట్రై గ్లైజరైడ్స్ స్థాయిలను తగ్గిస్తుంది. పసుపు మంట సమస్యను తగ్గించేస్తుంది. రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. ఈ షాట్ తీసుకోవడం వల్ల బిపి అదుపులో ఉండి రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. స్ట్రెస్ మంచి ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆ రక్తనాళాలు నీరసించిపోతాయి. అయితే ఉసిరిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరి గుణాలు కలిపి ఇవి ఎండోబేలియల్ పనితీరును కూడా మెరుగు చేస్తుంది. పసుపులో ఉండే కర్కుమీన్ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటుంది. ఇది నరాల పనితీరును మెరుగు చేస్తుంది. రక్తనాళాలను ఉపశమనం కలిగించే గుణం కలిగి ఉంటుంది.రక్తనాళాలు ఉపశమనం కలిగించడానికి నైట్రిక్ ఆక్సైడ్ ఎంతో ముఖ్యం ఇది రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. కొన్ని నివేదికల ప్రకారం ఉసిరిలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు పెంచే గుణం ఉంది. పసుపు నైట్రిక్ ఆక్సైడ్ విడిపోకుండా కాపాడుతుంది. ఈ రెండు కలిపి బ్లడ్ ప్రెషర్ ని అదుపులో ఉంచుతాయి అయితే ఆక్సిటివ్స్ స్ట్రెస్ రాకుండా కాపాడుకోవాలి. ప్రధానంగా కాలుష్యం, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవటం వల్ల ఫ్రీ రాడికల్ డామేజ్ అవుతుంది. దీంతో పాటుగా వ్యవస్థపై బలమైన ప్రభావం పడుతుంది. ఉసిరి, పసుపు తీసుకోవడం వల్ల ఇది మన గుండెకు ఒక షీల్డ్ ఇలా పనిచేస్తుంది. అర్టెరీ బ్లాక్ కాకుండా కాపాడుతుంది.

పచ్చి బొప్పాయితో ఈ ప్రాణాంతక వ్యాధికి చెక్ పెట్టొచ్చు తెలుసా?

సాధారణంగా మనం పండిన బొప్పాయి తింటాం. అయితే పచ్చి బొప్పాయితో కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. దీన్ని సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. పచ్చి బొప్పాయి తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్స్ స్థాయిలు హఠాత్తుగా పెరుగుతాయి. తద్వారా డెంగీ, మలేరియా త్వరగా తగ్గిపోతుంది. పచ్చి బొప్పాయిలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఏ, విటమిన్ సి, ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. తద్వారా సీజనల్ జబ్బుల నుంచి బయట పడేస్తుంది. ఇందులో పొటాషియం, ఫోలేట్ కూడా ఉంటుంది. పచ్చి బొప్పాయి మంచి ఎలక్ట్రో లైట్ ని కూడా సమతులం చేస్తుంది. బొప్పాయిలో పపైయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. దీంట్లో ఇది ప్రోటీన్ విడగొట్టడంలో సహాయం చేస్తుంది. జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిలో ఎక్కువ శాతం ఫైబర్ ఉండటం వల్ల బరువు నిర్వహణలో ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉండటం వల్ల ప్రాణాంతక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడతారు.

బరువు నిర్వహణ..



మీరు బరువు తగ్గాలనుకుంటే పచ్చి బొప్పాయిని సలాడ్ రూపంలో తీసుకోండి. ఇందులో క్యాలరీలు, తక్కువ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కడుపు నిండిన అనుభూతి ఎక్కువ సమయం పాటు కలుగుతుంది. తద్వారా అతిగా తినకుండా ఉంటారు. పచ్చి బొప్పాయి సలాడ్ లేకపోతే సైడ్ డిష్ లో కూడా తినవచ్చు.

యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ..

పచ్చి బొప్పాయిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇందులో ప్రధానంగా విటమిన్ సి ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది మంట సమస్యను తగ్గిస్తుంది. ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంటుంది. ఈ పచ్చి బొప్పాయి రెగ్యులర్ గా తినడం వల్ల గుండె ఆరోగ్యంతో పాటు ఆర్థరైటీస్ సమస్యలు కూడా మంచి రెమిడీ.

చర్మ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. దీంతో చర్మ సాగే గుణం అందిస్తుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు ముఖంపై కనిపించవు. యాంటీ ఆక్సిడెంట్లు కలిగి ఉండటం వల్ల ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి స్కిన్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పచ్చి బొప్పాయి సలాడ్ రూపంలో తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా మెరుస్తూ ఉంటుంది. పచ్చి బొప్పాయిని జ్యూస్ రూపంలో తినవచ్చు. నేరుగా తినలేని వారు సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. ఈ పచ్చి బొప్పాయి అని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఒక పచ్చి బొప్పాయి ముక్క తీసుకొని అందులో టమాటాలు, క్యారెట్, బీన్స్ ఏదైనా సాస్, నిమ్మరసం పిండుకొని కాస్త చక్కెర వేసుకొని తీసుకోవాలి. ఇది రుచికరంగా ఉండటం మాత్రమే కాదు ఆరోగ్యకరం కూడా.



మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?

మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?మధుమేహం ఉన్నవారు ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ముఖ్యమైన అంశం. ఎలాంటి ఆహారం తీసుకోవాలి..? ఎలాంటివి తీసుకోవద్దు అన్నదానిపై వారు ప్రత్యేక అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమంటున్నారు వైద్య నిపుణులు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతున్నట్లయితే, మీరు చికెన్ తినాలా అని మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు. అన్నింటికంటే మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా కొన్ని రకాల మాంసాన్ని తీసుకోకుండా ఉండాలని వైద్యులు సలహా ఇస్తారు. కానీ చికెన్ రెడ్ మీట్ కాదు కాబట్టి తినడం సురక్షితమని వైద్యులు సలహాలు ఇస్తున్నారు. మీరు దీన్ని ఎలా సిద్ధం చేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీరు డయాబెటిస్ డైట్‌లో భాగంగా చికెన్‌ని ఎలా, ఎందుకు తినవచ్చో తెలుసుకోండి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చికెన్ ఎలా ఉపయోగపడుతుంది. తెలుసుకోవలసిన ముఖ్య అంశాలు చికెన్‌లో

లీన్ ప్రోటీన్ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. చికెన్ మీ ఆకలిని అరికట్టడంలో సంతృప్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. సరైన పద్ధతిలో ఉడికించినప్పుడు చికెన్ మీ రక్తంలో చక్కెర స్థాయిలు చాలా వేగంగా పెరగకుండా ఉంచడంలో మీకు సహాయపడుతుంది. చికెన్‌లో కొన్ని విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. ఇది బరువు నిర్వహణకు కూడా మద్దతు ఇస్తుంది. ఇది తరచుగా మధుమేహంతో ముడిపడి ఉన్న సమస్య.